



# DD9 వార్త
తెలుగు దినపత్రిక

## 'విశ్వనాథ్ అండ్ సన్స్' టీజర్ రిలీజ్ డేట్ ఫిక్స్..


08

సంపుటి : 01 సంచిక : 205 హైదరాబాద్, మార్చి, ఆదివారం 15, 2026 పేజీలు : 08 వెల : 3.00

# గృహ వినియోగ గ్యాస్‌కు కొరత లేదు

- కమర్షియల్ సిలిండర్లలో కొంత ఇబ్బంది
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- ఎల్పీజీ సరఫరాపై సమీక్ష సమావేశం
- ఆయిల్ కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లతో చర్చలు
- రాష్ట్రంలో 1.3 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు
- రోజుకు సుమారు 2.5 లక్షల గృహ సిలిండర్ల సరఫరా
- కమర్షియల్ గ్యాస్ సరఫరాలో తాత్కాలిక కొరత
- ఫిర్యాదులకు ప్రత్యేక హెల్ప్‌లైన్


02

# ఎల్పీజీ కొరత లేదు

- స్పష్టం చేసిన కేంద్రం
- గృహ వినియోగానికి ప్రాధాన్యం
- బ్లాక్‌మార్కెట్‌పై కఠిన చర్యలు
- అవసరం లేకుండా బుక్ చేయొద్దు
- వాణిజ్య సిలిండర్ల కోసం చర్చలు
- అక్రమ నిల్వలపై దాడులు



**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**

దేశంలో ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేవన్న ప్రచారం జరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన పెరిగింది. ఈ నేపథ్యంలో కేంద్రం వివరణ ఇచ్చింది. గృహ వినియోగానికి అవసరమైన ఎల్పీజీ సరఫరా సక్రమంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

ఈ విషయంపై కేంద్ర విదేశాంగ శాఖ నిర్వహించిన మీడియా సమావేశంలో భారత చమురు శాఖకు చెందిన సంయుక్త కార్యదర్శి (మార్కెటింగ్ మరియు ఆయిల్ రిఫైనరీ) సుజాత శర్మ వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో గ్యాస్ ..మిగతా 2లో

# కాంగ్రెస్‌ది బుల్డోజర్ సర్కార్

- బీఆర్ఎస్ లక్ష
- డబుల్ బెడ్రూం ఇళ్లు కడితే..
- కాంగ్రెస్ లక్ష ఇళ్లను కూల్చేసింది
- మూసీ ప్రాంతాల్లో 10 వేల
- ఇళ్లు కూల్చేందుకు సిద్ధమైంది
- కొండాపూర్ ఇఫ్తార్
- విందులో హరీశ్ రావు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

బీఆర్ఎస్ ఎప్పటికీ పక్కా సెక్యులర్ పార్టీ అని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ఏనాడైనా మత గురువులకు గౌరవ వేతనం ఇచ్చిందా అని ప్రశ్నించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ బడాగుండులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ ..మిగతా 3లో



# జంగిల్ రాజ్‌లా టీఎంసీ పాలన

- బెంగాల్‌లో ప్రధాని మోడీ విమర్శలు
- మమతా బెనర్జీ పాలనపై తీవ్ర ఆరోపణలు
- కేంద్ర పథకాలను అడ్డుకుంటోందని ఆగ్రహం
- భారీ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం
- బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్ సభలో ప్రధాని ప్రసంగం
- మహిళల భద్రతపై తీవ్ర వ్యాఖ్యలు
- రూ.18,680 కోట్ల
- విలువైన ప్రాజెక్టుల ప్రారంభం
- ఖరగ్‌పూర్–మోరెగ్రామ్
- ఎకనామిక్ కారిడార్‌కు శంకుస్థాపన
- రైల్వే, పోర్టు అభివృద్ధి పనులకు శ్రీకారం

**కోల్‌కతా, (డిడి9 వార్త):**

పశ్చిమ బెంగాల్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం కోల్‌కతాలో జరిగిన భారీ ప్రజాసభలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం మరియు తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై ఘాటైన విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న పాలన ప్రజలకు అనుకూలంగా లేదని, ఇది ఒక విధంగా 'జంగిల్‌రాజ్' లాంటి పరిస్థితిని ..మిగతా 3లో



# టాంజానియాతో తెలంగాణ భాగస్వామ్యం

- డిజిటల్ అభివృద్ధికి కీలక అడుగులు
- ఐటీ, హెల్త్ కేర్ సహా కీలక రంగాల్లో సహకారం
- టాంజానియా బృందంతో శ్రీధర్ బాబు సమావేశం
- డిజిటల్ ఎకానమీ లక్ష్యానికి తెలంగాణ సహకారం
- టూరిజం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో భాగస్వామ్యం
- టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్
- 'మీ సేవ', 'టీ హబ్' మోడళ్లపై మార్గదర్శకత్వం
- త్వరలో తెలంగాణ–టాంజానియా ఎంవోయూ




**హైదరాబాద్, (డిడి9 వార్త):**

టాంజానియాతో సాంకేతిక మరియు ఆర్థిక రంగాల్లో సహకారం పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసింది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందాలన్న టాంజానియా లక్ష్యానికి అవసరమైన సాంకేతిక మద్దతు అందించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ మేరకు టాంజానియా ప్రభుత్వంతో వివిధ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, మహిళా సాధికారత, డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ వ్యవస్థ వంటి పలు కీలక రంగాల్లో కలిసి పనిచేయడానికి అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

**ఉన్నతస్థాయి సమావేశం**

శనివారం సచివాలయంలోలో టాంజానియా ప్రభుత్వ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం తెలంగాణ మంత్రిని కలిసింది. ఈ బృందానికి టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ మరియు ఇన్నోవేషన్ శాఖ మంత్రి ..మిగతా 2లో



# జైలు నుంచి విడుదలైన సోనమ్ వాంగ్‌చుక్

- నిర్బంధాన్ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం
- జోధ్‌పూర్ సెంట్రల్ జైలులో ఆరు నెలలు
- జాతీయ భద్రతా చట్టం కింద గతేడాది అరెస్టు
- లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా,
- ఆరో షెడ్యూల్ కోసం ఉద్యమం
- లేహ్‌లో జరిగిన నిరసనలతో
- అరెస్ట్ చేసిన పోలీసులు
- నిర్బంధాన్ని సవాల్ చేస్తూ
- సుప్రీంను ఆశ్రయించిన భార్య
- అన్ని అంశాలు పరిశీలన
- అనంతరం కీలక నిర్ణయం

**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**

ప్రముఖ పర్యావరణవేత్త, విద్యా సంస్కరణవాది సోనమ్ వాంగ్‌చుక్ జైలు నుంచి విడుదలయ్యారు. గత సంవత్సరం జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టయిన ఆయన జోధ్‌పూర్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఆయనపై ..మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా..!

- కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పనున్నారా జీవన్ రెడ్డి?
- పార్టీపై అసంతృప్తికి కారణాలు ఏమిటి?
- బీఆర్ఎస్ అగ్రనేతలతో సంప్రదింపులు
- తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ రాజకీయాల్లో మరో భారీ కుదుపు చోటు చేసుకోబోతోంది. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలాంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆ పార్టీకి భారీ షాక్ తగిలే సూచనలు కనిపిస్తున్నాయి. హస్తం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి త్వరలోనే కాంగ్రెస్‌కు రాజీనామా ..మిగతా 3లో



# రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యత

- ఎల్బీనగర్-హయత్ నగర్
- ప్రాంతంలో భారీ మార్పులు
- ట్రాఫిక్ రద్దీ పరిష్కారానికి కొత్త మార్గాలు
- రహదారులు 2-లేన్ల నుంచి 4-లేన్లకు విస్తరణ
- రూ.10 కోట్ల వ్యయంతో మెరుగైన సౌకర్యాలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భూమి పూజ
- ప్రాజెక్ట్‌లో మెట్రో, హైవే, వెహికల్ అండర్ పాస్
- ఇప్పటికే రూ.200 కోట్ల కేటాయింపు


03

# రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలి

- మంత్రి తుమ్మల
- నాగేశ్వర రావు సూచనలు
- సిద్దిపేట, జనగామ
- జిల్లాల్లో మంత్రి పర్యటన
- నర్మెట్టలో ఆయిల్ పామ్
- ఫ్యాక్టరీ పరిశీలన
- మంత్రి పొన్నం ప్రభాకర్‌తో
- కలసి పరిశీలన
- రైతులకు ఎరువులు,
- పెట్టుబడులకు హామీ
- త్వరలో రైతు
- మేళా నిర్వహణ



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణలో రైతులకు లాభదాయక పంటగా ఆయిల్ పామ్‌ను ప్రోత్సహించేందుకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు* సిద్దిపేట, జనగామ జిల్లాల్లో పర్యటించారు. ఆయన ఈ సందర్భంగా ..మిగతా 3లో

# ఎన్‌డీఏతో పొత్తు ప్రసక్తే లేదు

- టీవీకే అధినేత విజయ్ వెల్లడి
- ఎన్నికల వేళ పొత్తులపై
- ఊహాగానాలు
- కూటమి వార్తలను
- ఖండించిన విజయ్
- సిద్ధాంత పరంగా బీజేపీకి
- వ్యతిరేకమని స్పష్టం
- జిల్లా కార్యదర్శులతో
- వర్చువల్ సమావేశాలు
- అభ్యర్థుల ఎంపిక
- ప్రక్రియ వేగవంతం


03

# అమెరికాలో వీసా మోసం కేసు.. 11 మంది భారతీయుల అరెస్టు

- నకిలీ దోపిడీలతో గ్రీన్ కార్డు ప్రయత్నం
- యూ వీసా కోసం
- నకిలీ నేర ఘటనల ఆరోపణలు
- కన్వీనియన్స్ స్టోర్లు,
- లిక్కర్ షాపుల్లో దోపిడీల నాటకం
- దర్యాప్తులో బయటపడిన
- వ్యవస్థీకృత మోసం

02



# గృహ వినియోగ గ్యాస్‌కు కొరత లేదు

- **కమర్షియల్ సిలిండర్లలో కొంత ఇబ్బంది**
- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**
- **ఎల్పీజీ సరఫరాపై సమీక్ష సమావేశం**
- **ఆయిల్ కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లతో చర్చలు**
- **రాష్ట్రంలో 1.3 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు**
- **రోజుకు సుమారు 2.5 లక్షల గృహ సిలిండర్ల సరఫరా**
- **కమర్షియల్ గ్యాస్ సరఫరాలో తాత్కాలిక కొరత**
- **ఫిర్యాదులకు ప్రత్యేక హెల్ప్‌లైన్**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల కొరత ఉందన్న ప్రచారం నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిస్థితిని సమీక్షించారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే వాణిజ్య వినియోగ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొంత ఇబ్బంది ఉన్నట్లు ఆయన తెలిపారు.శనివారం ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు మరియు ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో గ్యాస్ సరఫరా పరిస్థితులు, వినియోగం, నిల్వలు మరియు డిమాండ్‌పై విస్తృతంగా చర్చించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను సమర్థంగా పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కమిటీలు గ్యాస్ సరఫరా వ్యవస్థను నిరంతరం పరిశీలిస్తూ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాయని వివరించారు.ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 811 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వీరి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గృహాలు, హోటళ్లు, వ్యాపార సంస్థలకు గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని చెప్పారు. మొత్తం రాష్ట్రాన్ని కవరేజ్ చేసే విధంగా సరఫరా వ్యవస్థ కొనసాగుతోందని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ వినియోగదారుల సంఖ్య కూడా భారీగా ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. మొత్తం 1.3 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో పలు సంక్షేమ పథకాల ద్వారా పొందిన కనెక్షన్లు కూడా ఉన్నాయని వివరించారు.

ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద రాష్ట్రంలో సుమారు 11 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని మంత్రి తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దీపం పథకం కింద సుమారు 28 లక్షల కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. ఈ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలు గ్యాస్ వినియోగానికి మారినట్లు పేర్కొన్నారు.ఇవే కాకుండా వాణిజ్య వినియోగం కోసం కూడా పెద్ద సంఖ్యలో కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 7.5 లక్షల కమర్షియల్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. ఇవి ప్రధానంగా హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపార సంస్థలు మరియు ఇతర వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తున్నట్లు చెప్పారు.

# టాంజానియాతో తెలంగాణ భాగస్వామ్యం

**మొదటిపేజీ తరువాయి**

ముద్రిక్ రమదాని సొరగ నాయకత్వం వహించారు.

సమావేశంలో ఇరు పక్షాలు తెలంగాణ-టాంజానియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించాయి. ముఖ్యంగా డిజిటల్ అభివృద్ధి, సాంకేతిక సహకారం, పరిశ్రమల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.

**డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు తెలంగాణ మద్దతు**

సమావేశం సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ మార్పు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ దేశాల అభివృద్ధికి కీలకంగా మారిందన్నారు. సామాజిక మరియు ఆర్థిక రంగాల్లో సమగ్ర వృద్ధిని సాధించడానికి డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కీలకమని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఈ దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఐటీ రంగంలో రాష్ట్రం సాధించిన పురోగతి కారణంగా ప్రపంచవ్యాప్తంగా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు.ఇదే అనుభవాన్ని టాంజానియాతో పంచుకోవడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. టాంజానియా డిజిటల్ ఎకానమీగా మారేందుకు అవసరమైన సాంకేతిక సహాయం, నైపుణ్య మార్పిడి మరియు మార్గదర్శకత్వాన్ని అందిస్తామని చెప్పారు.

**పలు రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం**

ఈ సమావేశంలో పలు రంగాల్లో కలిసి పని చేయడానికి ఇరు పక్షాలు ఆసక్తి చూపాయి. ముఖ్యంగా ఐటీ రంగంలో పెట్టుబడులు, టూరిజం అభివృద్ధి, ఆరోగ్య సేవలు, ఔషధ పరిశ్రమ, లైఫ్ సైన్సెస్ వంటి రంగాల్లో సహకారం పెంచాలని నిర్ణయించారు.డిజిటల్ గవర్నెన్స్ వ్యవస్థల అభివృద్ధి, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు, స్టార్టప్ ఎకోసిస్టం బలోపేతం వంటి అంశాలు కూడా చర్చకు వచ్చాయి.ఇవి కాకుండా మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశాలపై కూడా ఇరు పక్షాలు చర్చించాయి.

**ఫార్మా హబ్‌పై పరిశీలన**

టాంజానియాలో ఔషధ రంగం అభివృద్ధి కోసం ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై కూడా సమావేశంలో చర్చించారు. తెలంగాణ ఫార్మా రంగంలో ఉన్న అనుభవాన్ని ఉపయోగించి టాంజానియాలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అధ్యయనం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు అమలు అయితే టాంజానియాలో ఔషధాల సరఫరా వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు రెండు ప్రాంతాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు.

**'మీ సేవ' మోడల్‌పై మార్గదర్శకత్వం**

తెలంగాణలో అమలు చేస్తున్న పౌర సేవల వ్యవస్థను కూడా టాంజానియాతో పంచుకోవాలని నిర్ణయించారు. రాష్ట్రంలో అమలులో ఉన్న మీ సేవా మోడల్ ద్వారా ప్రజలకు ఇంటి వద్దే సేవలు అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ విధానాన్ని టాంజానియాలో కూడా అమలు చేసే అవకాశాలపై చర్చించారు. ప్రభుత్వ సేవలను డిజిటల్ రూపంలో అందించే విధానంలో తెలంగాణ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని టాంజానియా ప్రతినిధులు ఆసక్తి చూపినట్లు తెలిపారు.

**మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం**

మహిళా సాధికారత విషయంలో తెలంగాణ చేపట్టిన కార్యక్రమాలు కూడా టాంజానియా ప్రతినిధులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మహిళా స్టార్టప్‌లకు మద్దతు అందిస్తున్న వీ హబ్ మోడల్‌పై చర్చ జరిగింది.ఈ మోడల్ ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు శిక్షణ, పెట్టుబడి అవకాశాలు, మార్గదర్శకత్వం అందిస్తున్నామని మంత్రి వివరించారు. టాంజానియాలో కూడా ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించనున్నట్లు చెప్పారు.

**నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు**



యువతకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై కూడా ఇరు పక్షాలు చర్చించాయి. స్కిల్లింగ్, రీస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కార్యక్రమాల అమలులో తెలంగాణ అనుభవాన్ని పంచుకోవాలని నిర్ణయించారు.ఈ దిశగా యువతకు సాంకేతిక శిక్షణ అందించే కార్యక్రమాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు.

**బ్లూ ఎకానమీ, టూరిజం రంగాల్లో సహకారం**

టాంజానియాలో సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ అయిన బ్లూ ఎకానమీ అభివృద్ధిపై తీసుకున్న చర్యలను తెలంగాణ అధ్యయనం చేయాలని నిర్ణయించింది. అలాగే టూరిజం రంగంలో టాంజానియా అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను కూడా పరిశీలించనుంది.ఈ అనుభవాన్ని తెలంగాణలో కూడా అమలు చేసే అవకాశాలను ప్రభుత్వం పరిశీలించనున్నట్లు మంత్రి తెలిపారు.

**టాంజానియా స్పందన**

సమావేశం అనంతరం టాంజానియా మంత్రి ముద్రిక్ రమదాని సోరాగా మాట్లాడుతూ తెలంగాణ సాధించిన సాంకేతిక పురోగతి తమకు ప్రేరణగా ఉందన్నారు. ఐటీ, హెల్త్ కేర్, మెడికల్ టూరిజం, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాల్లో తెలంగాణ సాధించిన విజయాలు అభినందనీయమని పేర్కొన్నారు.డిజిటల్ ఎకానమీగా మారాలన్న తమ లక్ష్యాన్ని సాధించడంలో తెలంగాణతో భాగస్వామ్యం కీలకమని చెప్పారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే అధికారిక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వెల్లడించారు.

**సమావేశంలో పాల్గొన్న అధికారులు**

ఈ సమావేశంలో టాంజానియా కమ్యూనికేషన్, ఐటీ, ఇన్నోవేషన్ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి ఫాత్మా మబ్రూక్ ఖమిస్, జాంజిబార్ ఐసీటీ అథారిటీ సీఈవో శుకూరు అవాద్ సులేమాన్ తదితర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా టాంజానియా ప్రభుత్వంలోని పలు విభాగాలకు చెందిన ప్రతినిధులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

**రెండు ప్రాంతాల అభివృద్ధికి కొత్త దారులు**

ఈ సమావేశం ద్వారా తెలంగాణ మరియు టాంజానియా మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని భావిస్తున్నారు. ముఖ్యంగా డిజిటల్ అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. ఇరు ప్రాంతాల మధ్య సహకారం పెరగడం వల్ల పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మొత్తంగా తెలంగాణ మరియు టాంజానియా మధ్య ఏర్పడుతున్న ఈ భాగస్వామ్యం భవిష్యత్తులో అంతర్జాతీయ సహకారానికి మంచి ఉదాహరణగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జైలు నుంచి విడుదలైన సోనమ్ వాంగ్‌చుక్

**మొదటిపేజీ తరువాయి**

విధించిన నిర్బంధాన్ని రద్దు చేయడంతో శనివారం మధ్యాహ్నం జైలు నుంచి విడుదల చేశారు.జైలు అధికారుల ప్రకారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో విడుదల ప్రక్రియ పూర్తయింది. సంబంధిత అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఆయనను విడుదల చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. విడుదలకు సంబంధించిన అన్ని విధానాలు పూర్తి చేసిన తర్వాత సోనమ్ వాంగ్‌చుక్ జైలు నుంచి బయటకు వచ్చారు. విడుదల ప్రక్రియను పూర్తి చేయడానికి ఆయన కుటుంబ సభ్యులు కూడా జోధ్‌పూర్‌కు చేరుకున్నారు. ముఖ్యంగా ఆయన భార్య గీతాంజలి అంగ్మో విడుదల ప్రక్రియలో పాల్గొనడానికి అక్కడికి వెళ్లారు. అవసరమైన పత్రాలు సమర్పించిన తర్వాత అధికారికంగా విడుదల కార్యక్రమం ముగిసింది.సోనమ్ వాంగ్‌చుక్ దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఆయన ప్రధానంగా విద్యా రంగంలో చేసిన ప్రయోగాలు, సంస్కరణలతో గుర్తింపు పొందారు. లద్దాఖ్ ప్రాంతంలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో కూడా ఆయన చురుకుగా పని చేశారు. మంచు కొండలు, నీటి వనరులు, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలపై ఆయన తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

అయితే ఇటీవల ఆయన లద్దాఖ్‌కు సంబంధించిన రాజకీయ మరియు పరిపాలనా అంశాలపై కూడా ఉద్యమం ప్రారంభించారు. ముఖ్యంగా లద్దాఖ్‌కు పూర్తి రాష్ట్ర హోదా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భారత రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ పరిధిలో ఆ ప్రాంతాన్ని చేర్చాలని కూడా కోరారు.ఆరో షెడ్యూల్‌లో చేర్చడం వల్ల గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక స్వయంప్రతిపత్తి లభిస్తుంది. ఈ నిబంధన ప్రకారం ఆ ప్రాంతాల్లో స్వయం పాలనకు సంబంధించిన ప్రత్యేక మండళ్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. వీటిని సాధారణంగా అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్స్ అని పిలుస్తారు. ఈ మండళ్ల ద్వారా స్థానిక ప్రజలకు పరిపాలనలో ఎక్కువ అధికారం లభిస్తుంది.

అలాగే భూమి, ప్రకృతి వనరుల రక్షణకు కూడా ఈ నిబంధన సహాయపడుతుంది. గిరిజన ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. ఈ కారణాలతోనే లద్దాఖ్‌ను ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని సోనమ్ వాంగ్‌చుక్ చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు.ఈ డిమాండ్ల కోసం ఆయన పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని సందర్భాల్లో దీక్షలు కూడా చేపట్టారు. లద్దాఖ్ ప్రాంతంలోని యువత, పౌర సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.

సెప్టెంబర్ 24న లేహ్ నగరంలో జరిగిన నిరసన కార్యక్రమాల సమయంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తాయి. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా మరియు ఆరో షెడ్యూల్ హోదా ఇవ్వాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. కొన్ని ప్రాంతాల్లో ఈ నిరసనలు హింసాత్మకంగా మారినట్లు అధికారులు తెలిపారు.ఆ ఘటనల్లో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. దాదాపు 90 మందికి పైగా గాయపడ్డారు. ఈ పరిస్థితులు తీవ్రంగా మారడంతో ప్రభుత్వం పరిస్థితిని నియంత్రించడానికి చర్యలు తీసుకుంది.

ఈ ఘటనల తర్వాత సెప్టెంబర్ 26న సోనమ్ వాంగ్‌చుక్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన చర్యలు ఆ ప్రాంతంలో అశాంతికి కారణమయ్యాయని ప్రభుత్వం ఆరోపించింది. పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా ఆయనను నిర్బంధించినట్లు అధికారులు తెలిపారు.లేహ్ జిల్లా మేజిస్ట్రేట్ జాతీయ భద్రతా చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తర్వాత ఆయనను జోధ్‌పూర్ సెంట్రల్ జైలుకు తరలించారు. అక్కడ ఆయనను ప్రత్యేక భద్రతా పర్యవేక్షణలో ఉంచారు.

ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని ఆరోపణలు కూడా చేసింది. సోనమ్ వాంగ్‌చుక్ యువతను నిరసనలకు ప్రేరేపించారని పేర్కొంది. విదేశాల్లో జరిగిన కొన్ని నిరసనల తరహాలో కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రయత్నించారని కూడా ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను ఆయన అనుచరులు ఖండించారు.సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధం తర్వాత ఆయన కుటుంబ సభ్యులు చట్టపరమైన పోరాటాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా ఆయన భార్య గీతాంజలి అంగ్మో ఈ విషయంలో ముందడుగు వేశారు. ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు.ఆ పిటిషన్‌లో సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధం చట్టవిరుద్ధమని ఆమె వాదించారు.

# ఎల్పీజీ కొరత లేదు

**మొదటిపేజీ తరువాయి**

సరఫరా వ్యవస్థ సాధారణంగానే కొనసాగుతోందని ఆమె తెలిపారు. అయితే కొందరు అవసరం లేకపోయినా ముందుగానే సిలిండర్లు బుక్ చేసుకోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక ఇబ్బందులు కనిపిస్తున్నాయని చెప్పారు.ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అందరికీ అవసరమైన గ్యాస్ అందుతుందని ఆమె స్పష్టం చేశారు. సరఫరా వ్యవస్థ నిరంతరంగా కొనసాగుతోందని, బుక్ చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు అందుతాయని తెలిపారు. కాబట్టి అనవసరంగా ఎక్కువ సంఖ్యలో బుకింగ్‌లు చేయవద్దని ప్రజలకు సూచించారు.

ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వాణిజ్య సిలిండర్ల సరఫరా గురించి కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం కొనసాగుతోందని చెప్పారు. అవసరాల ఆధారంగా ప్రాధాన్య క్రమంలో వాణిజ్య సిలిండర్లను సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశంలో గృహ వినియోగం కోసం ఉపయోగించే సిలిండర్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ముఖ్యంగా ఇళ్లతో పాటు ఆస్పత్రులు, విద్యార్థుల హాస్టళ్లు వంటి అవసరమైన సంస్థలకు ముందుగా సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. అవసరమైన ప్రాంతాలకు సిలిండర్లు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయడం లేదా బ్లాక్‌మార్కెట్‌లో అమ్మడం వంటి చర్యలను అరికట్టేందుకు రాష్ట్రాలకు సూచనలు ఇచ్చినట్లు కేంద్రం తెలిపింది. ఈ దిశగా ప్రత్యేక తనిఖీలు కూడా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ క్రమంలో పలు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో అక్రమంగా సిలిండర్లు నిల్వ చేసిన కొందరిపై చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను కఠినంగా ఎదుర్కొంటామని అధికారులు హెచ్చరించారు.

ఇక గ్యాస్ బుకింగ్ విషయంలో కూడా ప్రజలకు కొన్ని సూచనలు ఇచ్చారు. చాలా మంది సిలిండర్ బుక్ కావడం లేదని ఫిర్యాదులు చేస్తున్నారని అధికారులు తెలిపారు. అయితే బుకింగ్‌కు సంబంధించి నిర్దిష్ట వ్యవధి ఉంటుందని చెప్పారు.పట్టణ ప్రాంతాల్లో ఒక సిలిండర్ తీసుకున్న తర్వాత మరో సిలిండర్ బుక్ చేసుకోవడానికి కనీసం 25 రోజుల వ్యవధి ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యవధి 45 రోజులుగా ఉంటుందని చెప్పారు. ఈ వ్యవధి పూర్తయ్యాకే తదుపరి బుకింగ్ నమోదు అవుతుందని వివరించారు. గ్యాస్ బుకింగ్ కోసం డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ఫోన్ ద్వారా, ఐవీఆర్ఎస్ వ్యవస్థ ద్వారా లేదా ఇతర డిజిటల్ పద్ధతుల ద్వారా కూడా సులభంగా బుకింగ్ చేయవచ్చని చెప్పారు. దీంతో వినియోగదారులు క్యూలలో నిలబడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. ఇంతలో ఎల్పీజీ సరఫరాకు సంబంధించిన మరో ముఖ్యమైన సమాచారం కూడా కేంద్రం వెల్లడించింది. పశ్చిమ ఆసియాలోని హర్మూజ్ జలసంధి ప్రాంతం నుంచి భారత్‌కు ఎల్పీజీ తీసుకొస్తున్న రెండు నౌకలు ఇప్పటికే బయలుదేరినట్లు తెలిపారు. ఈ నౌకలు త్వరలో భారత తీరానికి చేరుకోనున్నాయని చెప్పారు.

శివాలిక్ మరియు నందాదేవి అనే నౌకలలో ఎల్పీజీ సరఫరా జరుగుతోందని అధికారులు తెలిపారు. ఈ రెండు నౌకలు మార్చి 16 మరియు 17 తేదీల్లో భారతదేశంలోని ముంద్రా మరియు కాండ్లా పోర్టులకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు.ఈ నౌకలలో మొత్తం సుమారు 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉందని షిప్పింగ్

సరఫరా వ్యవస్థ సాధారణంగానే కొనసాగుతోందని ఆమె తెలిపారు. అయితే కొందరు అవసరం లేకపోయినా ముందుగానే సిలిండర్లు బుక్ చేసుకోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక ఇబ్బందులు కనిపిస్తున్నాయని చెప్పారు.ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అందరికీ అవసరమైన గ్యాస్ అందుతుందని ఆమె స్పష్టం చేశారు. సరఫరా వ్యవస్థ నిరంతరంగా కొనసాగుతోందని, బుక్ చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు అందుతాయని తెలిపారు. కాబట్టి అనవసరంగా ఎక్కువ సంఖ్యలో బుకింగ్‌లు చేయవద్దని ప్రజలకు సూచించారు.

ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వాణిజ్య సిలిండర్ల సరఫరా గురించి కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం కొనసాగుతోందని చెప్పారు. అవసరాల ఆధారంగా ప్రాధాన్య క్రమంలో వాణిజ్య సిలిండర్లను సరఫరా చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం దేశంలో గృహ వినియోగం కోసం ఉపయోగించే సిలిండర్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ముఖ్యంగా ఇళ్లతో పాటు ఆస్పత్రులు, విద్యార్థుల హాస్టళ్లు వంటి అవసరమైన సంస్థలకు ముందుగా సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

## అమెరికాలో వీసా మోసం కేసు.. 11 మంది భారతీయుల అరెస్టు

- **నకిలీ దోపిడీలతో గ్రీన్ కార్డు ప్రయత్నం**
- **యూ వీసా కోసం నకిలీ నేర ఘటనల ఆరోపణలు**
- **కన్వీనియన్స్ స్టోర్లు, లిక్కర్ షాపుల్లో దోపిడీల నాటకం**
- **దర్యాప్తులో బయటపడిన వ్యవస్థీకృత మోసం**
- **దోపిడీలు నిర్వహించేందుకు నిర్వాహకులకు డబ్బు**
- **కొంత మొత్తాన్ని షాపు యజమానులకు ఇచ్చినట్లు ఆరోపణ**
- **నిందితుల్లో కొందరు కోర్టు బెయిల్‌పై విడుదల**
- **నేరం రుజువైతే జైలు శిక్షతో పాటు జరిమానా**

**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**

అమెరికాలో వలస చట్టాలను దుర్వినియోగం చేసిన కేసులో 11 మంది భారతీయులపై కేసు నమోదైంది. గ్రీన్ కార్డు పొందేందుకు నకిలీ నేర ఘటనలను సృష్టించి వీసా పొందడానికి ప్రయత్నించినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో భాగంగా వారు దోపిడీ ఘటనలను నాటకం చేసి తాము బాధితులమని చూపించే ప్రయత్నం చేసినట్లు దర్యాప్తులో బయటపడింది.అమెరికా ఫెడరల్ దర్యాప్తు సంస్థలు తెలిపిన వివరాల ప్రకారం, ఈ వ్యక్తులు గ్రీన్ కార్డు పొందడానికి యూ వీసా నిబంధనలను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నకిలీ దోపిడీలు జరిగేలా ముందుగానే ప్రణాళిక రూపొందించి, తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేసి తాము నేరానికి గురైన బాధితులమని చెప్పినట్లు అధికారులు తెలిపారు.

**యూ వీసా అంటే ఏమిటి?**

అమెరికా వలస చట్టాల ప్రకారం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విదేశీయులకు యూ వీసా అనే ప్రత్యేక వీసా అందించబడుతుంది. తీవ్రమైన నేరానికి గురైన వ్యక్తి పోలీసు దర్యాప్తుకు సహకరిస్తే అతనికి లేదా ఆమెకు ఈ వీసాకు దరఖాస్తు చేసే అవకాశం ఉంటుంది. ఈ వీసా ద్వారా అమెరికాలో తాత్కాలికంగా చట్టబద్ధంగా నివసించే హక్కు లభిస్తుంది.యూ వీసా పొందిన వ్యక్తికి ఉద్యోగం చేసే అనుమతి కూడా ఉంటుంది. అలాగే కొన్ని సంవత్సరాల తర్వాత గ్రీన్ కార్డు పొందే అవకాశం కూడా ఉంటుంది. సాధారణంగా ఐదు నుంచి పది సంవత్సరాల మధ్యలో గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది.ఈ నిబంధనను ఉపయోగించుకుని కొందరు వలసదారులు మోసాలకు పాల్పడుతున్నారని అధికారులు చెబుతున్నారు. తాజా కేసులో కూడా ఇదే విధానం ఉపయోగించి మోసం చేయడానికి ప్రయత్నించినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు.

**నకిలీ దోపిడీల ప్రణాళిక**

దర్యాప్తు సంస్థల ప్రకారం, నిందితులు ముందుగానే నకిలీ దోపిడీల ప్రణాళికను రూపొందించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక వ్యక్తిని దోపిడీదారుడిగా నియమించినట్లు అధికారులు తెలిపారు. ఆ వ్యక్తికి ఇందుకు బదులుగా పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చినట్లు వెల్లడించారు. అదే సమయంలో ఈ ఘటనలు జరిగే ప్రదేశాల యజమానులతో కూడా ముందుగా ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. దోపిడీలు జరిగినట్లు చూపించేందుకు కొంత మొత్తాన్ని షాపు యజమానులకు కూడా ఇచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ విధంగా కన్వీనియన్స్ స్టోర్లు, లిక్కర్ షాపులు మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నకిలీ దోపిడీలు జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**ఆరు నకిలీ ఘటనలు**

దర్యాప్తు వివరాల ప్రకారం 2023 మార్చి నెలలో కనీసం ఆరు నకిలీ దోపిడీ ఘటనలను సృష్టించినట్లు అధికారులు తెలిపారు. ఒక వ్యక్తి షాపులోకి వచ్చి అక్కడ పని చేస్తున్న సిబ్బందిని తుపాకీతో బెదిరించినట్లు నటించాడు. తర్వాత కౌంటర్‌లో ఉన్న డబ్బును తీసుకుని పారిపోయినట్లు నాటకం చేశారు.ఈ ఘటన జరిగిన కొద్ది నిమిషాల తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దోపిడీ జరిగిన ఐదు నిమిషాల తరువాతే బాధితులుగా చూపించిన వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.ఫిర్యాదులో తాము భయపడి పోయామని, దోపిడీదారుడు తమను బెదిరించి డబ్బు తీసుకెళ్లాడని పేర్కొన్నారు. ఈ ఘటనలు నిజంగా జరిగినట్లు చూపించేందుకు అక్కడి సీసీటీవీ కెమెరాల్లో దృశ్యాలు రికార్డ్ అయ్యేలా చూసుకున్నట్లు దర్యాప్తులో తేలింది.

**దర్యాప్తులో బయటపడిన నిజం**

మొదట్లో ఈ ఘటనలు నిజమైన దోపిడీలుగా భావించిన పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తర్వాత విచారణలో అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. దర్యాప్తు కొనసాగించగా ఈ ఘటనల వెనుక నకిలీ ప్రణాళిక ఉందని అధికారులు గుర్తించారు.పోలీసులు సీసీటీవీ ఫుటేజీ, ఆర్థిక లావాదేవీలు మరియు సంబంధిత వ్యక్తుల సమాచారాన్ని పరిశీలించగా మొత్తం వ్యవహారం బయటపడింది. ఈ ఘటనలు యాదృచ్ఛికంగా కాకుండా ముందుగానే ప్లాన్ చేసినట్లు అధికారులు గుర్తించారు.దర్యాప్తు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు ఒక ముఠాగా ఏర్పడి వ్యవస్థీకృతంగా మోసాలకు పాల్పడ్డారు. వివిధ రాష్ట్రాల్లోని దుకాణాలను లక్ష్యంగా చేసుకుని నకిలీ దోపిడీలను సృష్టించినట్లు తెలిపారు.

# జంగిల్ రాజ్‌లా టీఎంసీ పాలన

**మొదటిపేజీ తరువాయి**

సృష్టించిందని అన్నారు. ప్రజలు త్వరలో మార్పు తీసుకురావాలని భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.
కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. సభలో మాట్లాడిన మోదీ, ఈ భారీ జనసందోహం రాష్ట్రంలో ప్రజల భావజాలాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు తుఫాను లాంటిదని, ఎవరూ దాన్ని ఆపలేరని వ్యాఖ్యానించారు.మోదీ మాట్లాడుతూ, ప్రస్తుతం బెంగాల్‌లో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు ప్రజాస్వామ్యానికి అనుకూలంగా లేవని అన్నారు. టీఎంసీ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని అన్నారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన తిరిగి రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు కావడంలో సమస్యలు ఉన్నాయని కూడా ప్రధాని ఆరోపించారు. కేంద్రం రూపొందించిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా అడ్డుకుంటోందని చెప్పారు. కేంద్రం ఇచ్చే నిధులు, పథకాలు ప్రజలకు చేరకుండా చేస్తున్నారని ఆయన అన్నారు.మోదీ మాట్లాడుతూ, రాష్ట్రంలో మార్పు సమీపంలో ఉందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. అందుకే ఈ భారీ సభకు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారని చెప్పారు. ప్రజలను సభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరిగినప్పటికీ, అవి ఫలించలేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు ఇప్పుడు మార్పు వైపు ఉన్నాయని అన్నారు.
మహిళల భద్రత విషయంలో కూడా మోదీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రస్తావిస్తూ, మహిళలపై జరిగే నేరాలకు సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. మహిళలు భయపడకుండా జీవించే వాతావరణం ఉండాలని, అది ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.రైతుల సమస్యలపై కూడా ప్రధాని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న కష్టాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. రైతులకు సరైన ధరలు, సౌకర్యాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.
ఇదే కార్యక్రమంలో మోదీ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించారు. మొత్తం రూ.18,680 కోట్ల విలువైన రవాణా మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా మారతాయని ఆయన పేర్కొన్నారు.దేశ అభివృద్ధిలో బెంగాల్ కూడా ముఖ్యమైన పాత్ర పోషించగలదని మోదీ అన్నారు. రహదారులు, రైల్వేలు, పోర్టులు వంటి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తామని తెలిపారు. కొత్త ప్రాజెక్టుల ద్వారా పరిశ్రమలు, వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందుతాయని చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఖరగ్‌పూర్ నుంచి మోరెగ్రామ్ వరకు నిర్మించనున్న ఆర్థిక కారిడార్‌కు కూడా మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కారిడార్ సుమారు 231 కిలోమీటర్ల పొడవుతో నిర్మించబడనుంది. నాలుగు లేన్లతో ఈ రహదారి అభివృద్ధి చేయబడుతుంది. మొత్తం ఐదు విభాగాలుగా ఈ ప్రాజెక్టు అమలు చేయనున్నారు.ఈ కారిడార్ పూర్తయితే ప్రయాణ దూరం సుమారు 120 కిలోమీటర్లు తగ్గుతుందని అధికారులు తెలిపారు. ప్రయాణ సమయం కూడా 7 నుంచి 8 గంటల వరకు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. ఈ రహదారి పశ్చిమ మేదినీపూర్, బంకురా, హుగ్లీ, పూర్బా బర్ధమాన్, బీర్భూమ్ మరియు ముర్షిదాబాద్ జిల్లాల గుండా వెళ్తుంది.
అంతేకాకుండా, ఈ రహదారి దేశంలోని ముఖ్యమైన జాతీయ రహదారులను కలుపుతుంది. ముఖ్యంగా ఎన్‌హెచ్16, ఎన్‌హెచ్ 19, ఎన్‌హెచ్14 మరియు ఎన్‌హెచ్ 12లను అనుసంధానించేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు. దీనివల్ల మల్టీ కారిడార్ కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికొన్ని రహదారి ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఎన్‌హెచ్ 14పై 5.6 కిలోమీటర్ల పొడవుతో నిర్మించనున్న దుబ్రాజ్‌పూర్ బైపాస్‌కు ఆయన ప్రారంభం పలికారు. అలాగే కంసాబతి మరియు శిలాబతి నదులపై నాలుగు లేన్లతో అదనపు ప్రధాన వంతెనల నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు.
ఈ ప్రాజెక్టులు పూర్తయితే రహదారి భద్రత పెరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు వాహనాల రద్దీ కూడా తగ్గుతుందని చెప్పారు. కాలుష్యం కూడా కొంతవరకు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.రైల్వే రంగంలో కూడా పలు ముఖ్యమైన పనులను మోదీ ప్రారంభించారు. పురూలియా నుంచి ఆనంద్ విహార్ టెర్మినల్ వరకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఇది ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుందని అధికారులు తెలిపారు.
అమృత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసిన ఆరు రైల్వే స్టేషన్లను కూడా ప్రధాని ప్రారంభించారు. కామాఖ్యగురి, అనార, తమ్లుక్, హల్దియా, బాహాభూమ్ మరియు సియురి స్టేషన్లు ఇందులో ఉన్నాయి. ఈ స్టేషన్లలో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని మోదీ అన్నారు. భారతీయ రైల్వేలను ఆధునీకరించడానికి మిషన్ మోడ్‌లో పనులు జరుగుతున్నాయని చెప్పారు. కొత్త రైల్వే లైన్లు, సిగ్నలింగ్ వ్యవస్థలు, స్టేషన్ అభివృద్ధి వంటి అంశాలపై వేగంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బెల్దా నుంచి దాంతన్ వరకు 16 కిలోమీటర్ల పొడవైన మూడో రైల్వే లైన్‌ను కూడా ఆయన జాతికి అంకితం చేశారు. అలాగే కలైకుండ నుంచి కనిమోహులి వరకు ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను కూడా ప్రారంభించారు. ఈ చర్యలతో రైల్వే రవాణా మరింత సురక్షితంగా మారుతుందని అధికారులు చెప్పారు.పోర్టు మరియు నౌకాయాన రంగంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. హల్దియా డాక్ కాంప్లెక్స్‌లో రెండో బెర్త్ యాంత్రీకరణ పనులను ప్రారంభించారు. అలాగే ఖిద్దర్‌పూర్ డాక్స్ పునరుద్ధరణ ప్రాజెక్టుకు కూడా శ్రీకారం చుట్టారు. కోల్‌కతాలోని బాస్కుల్ బ్రిడ్జ్ మరమ్మతు పనులను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే పోర్టు కార్యకలాపాలు మరింత సులభంగా సాగుతాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలకు రాజకీయ ప్రాధాన్యం కూడా ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల ముందు భారీ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించడం ద్వారా ప్రజల్లో అభివృద్ధి సందేశాన్ని తీసుకెళ్లాలనే ప్రయత్నం జరుగుతోందని వారు అంటున్నారు. మొత్తంగా చూస్తే, ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించడం ద్వారా ప్రధాని మోదీ తన పర్యటనను రాజకీయంగా మరియు అభివృద్ధి పరంగా కీలకంగా మార్చారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఈ కార్యక్రమాలు రాజకీయ చర్చలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యత

- ఎల్బీనగర్-హయత్ నగర్ ప్రాంతంలో భారీ మార్పులు
- ట్రాఫిక్ రద్దీ పరిష్కారానికి కొత్త మార్గాలు
- రహదారులు 2-లేన్ల నుంచి 4-లేన్లకు విస్తరణ
- రూ.10 కోట్ల వ్యయంతో మెరుగైన సౌకర్యాలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భూమి పూజ
- ప్రాజెక్ట్‌లో మెట్రో, హైవే, వెహికల్ అండర్ పాస్
- ఇప్పటికే రూ.200 కోట్ల కేటాయింపు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

హైదరాబాద్‌లో ఎల్లప్పుడూ రద్దీ ఎక్కువగా ఉండే ఎల్బీనగర్, హయత్ నగర్ ప్రాంతాల రవాణా వ్యవస్థను ఆధునికంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచి రహదారులను విస్తరించడం, కొత్త మల్టీలేయర్ రవాణా విధానాలను అమలు చేయడం ముఖ్య ఉద్దేశ్యం.
రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి శనివారం హయత్ నగర్ ప్రాంతంలో పరిశీలన నిర్వహించారు. తొర్రూర్ ఎక్స్ రోడ్ (సాయిబాబా ఆలయం) నుంచి జీ స్కూల్ వరకు ఉన్న రహదారిని 2లేన్ల నుంచి 4లేన్లకు విస్తరించే భూమి పూజ చేశారు. ఈ ప్రాజెక్టు సుమారు 10 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తవుతుంది. ప్రాజెక్టులో రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణం కూడా ప్రకటించారు. ఇది ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు 6 కిమీ విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడుతుంది. అత్యంత ఎగువ పొరలో మెట్రో రైలు, మధ్యలో నేషనల్ హైవే గ్రిడ్, కింద స్థానిక వాహనాల కోసం వెహికల్ అండర్ పాస్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం 940 కోట్ల రూపాయలుగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలను కేటాయించింది. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి నాయకత్వానికి ప్రాముఖ్యత ఉందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మూడు ప్రధాన హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ కారిడార్లు - హైదరాబాద్‌చెన్నై, హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్‌ముంబై (పూణే మార్గంలో) - అమలు కాబోతున్నాయని ఆయన వివరించారు.హయత్ నగర్, ఇబ్రహీంపట్నం ప్రాంతాలు భవిష్యత్తులో ఐటీ హబ్‌లుగా, కోకాపేటా తరహా విలువైన ప్రాంతాలుగా మారతాయని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అలాగే హైదరాబాద్‌విజయవాడ రూట్‌పై 10లేన్ల రహదారి నిర్మాణం త్వరలో ప్రారంభమయ్యే అవకాసం ఉందని తెలిపారు. భవిష్యత్తులో పూర్తి అయిన తర్వాత భాగ్యనగరం ఈస్ట్‌ప్రాంతం అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మౌలిక సదుపాయాలతో కొత్త రూపం పొందుతుంది.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా..!

**మొదటిపేజీ తరువాయి**

చేసి, బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ జెండా మోసిన ఒక సీనియర్ నేత ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.
జీవన్ రెడ్డి గత కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు పార్టీ అధిష్టానం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీలో తనకు కనీస గౌరవం దక్కడం లేదని, సముచిత స్థానం కల్పించడంలో అధిష్టానం విఫలమైందని ఆయన తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవం లేని చోట కొనసాగడం కంటే బయటకు రావడమే మేలని ఆయన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.
జీవన్ రెడ్డి ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం. ఈ నెల 20వ తేదీ తర్వాత ఆయన తన రాజకీయ భవిష్యత్తుపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. జగిత్యాలలో ఒక భారీ బహిరంగ సభను నిర్వహించి, తన అనుచరులతో కలిసి గులాబీ తీర్థం పుచ్చుకోవాలని ఆయన యోచిస్తున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆయన కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రచారం చేయకుండా దూరంగా ఉండటం, ఈ మార్పుకు బలమైన సంకేతంగా కనిపిస్తోంది.
జీవన్ రెడ్డి అసంతృప్తిపై కాంగ్రెస్ అధిష్టానం మాత్రం భిన్నంగా స్పందిస్తోంది. ఆయనకు పార్టీలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే , ఎంపీ టికెట్లు ఇచ్చి అన్ని విధాలా గౌరవించామని, అయినప్పటికీ ఆయన పలుమార్లు పార్టీని ఇరకాటంలో పెట్టేలా వ్యవహరించారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సొంత ప్రభుత్వంపైనే బహిరంగంగా విమర్శలు చేయడం వల్ల అధిష్టానం కూడా ఆయన విషయంలో కొంత కఠినంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆయన వెళ్ళిపోయినా పెద్దగా నష్టం లేదనే 'వేచి చూసే ధోరణి'ని కాంగ్రెస్ అవలంబిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో జీవన్ రెడ్డికి దశాబ్దాల అనుబంధం ఉంది. ఆయన గనుక పార్టీని వీడితే జగిత్యాల , చుట్టుపక్కల నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు కొంత మేర ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఏదేమైనా, ఉగాది పండుగ తర్వాత తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని స్పష్టమవుతోంది.

# రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

నర్మెట్టలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌తోకలిసి పరిశీలించారు.
మంత్రి నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్ని విధాలా ప్రభుత్వం అందిస్తోందని, ఆయిల్ పామ్ పంటకు నీటి సమస్య లేదా మార్కెట్ సమస్య లేకపోగా లాభాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, తన మంత్రిగా వచ్చినప్పుడు ఆయిల్ పామ్ టన్ను రూ.12 మాత్రమే ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి దాన్ని రూ.20కి పెంచారని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహణ ద్వారా రైతులు నేరుగా లాభాలు పొందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందగలరు, వ్యవసాయాభివృద్ధికి దోహదం జరుగుతుందని మంత్రి సూచించారు.

# కాంగ్రెస్‌ది బుల్డోజర్ సర్కార్

**మొదటిపేజీ తరువాయి**

విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, దేశంలో ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం అందించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు అధికారికంగా ఇఫ్తార్ విందులు నిర్వహించేవారని, రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను ఎంతో గౌరవంగా చూసుకున్నామని వివరించారు. బీఆర్ఎస్ పాలనలో రంజాన్ మాసంలో ముస్లింలకు తోఫా అందించేవారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిలిపివేసిందని గుర్తు చేశారు. కేవలం జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తున్నాయనే స్వార్థంతో ఇప్పుడు హైదరాబాద్‌లో నామమాత్రంగా తోఫా పంచుతున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చీకటి పొత్తులు పెట్టుకుని చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు పంచుకున్నాయని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు ఓడిపోయినా ఫర్వాలేదు కానీ, బీజేపీతో కలిసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మైనార్టీల సంక్షేమం కోసం 4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటివరకు వెయ్యి కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు.




హిందువైనా, ముస్లిం అయినా పేదరికంలో ఉన్న ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు అందించిన ఘనత కేసీఆర్‌దే అని పేర్కొన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కొండాపూర్ ఆస్పత్రిలో 200 పడకలతో ఆక్సిజన్ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానాల్లో కనీసం మందులు కూడా లేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు. హైదరాబాద్‌లో పేదల కోసం కేసీఆర్ లక్ష డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా, హైడ్రా పేరుతో లక్ష ఇండ్లను కూలగొట్టిందని అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో 10 వేల ఇండ్లు కూలగొడతామని చెబుతూ పేదల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. పేదవాడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోలేని ఈ ప్రభుత్వం ఉండి ఏం ప్రయోజనం అని నిలదీశారు. ఉన్న సమస్యలు పరిష్కరించకుండా, కొత్తవి సృష్టించడమే ప్రజా పాలనా అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# ఎన్‌డీఏతో పొత్తు ప్రసక్తే లేదు

- టీవీకే అధినేత విజయ్ వెల్లడి
- ఎన్నికల వేళ పొత్తులపై ఊహాగానాలు
- కూటమి వార్తలను ఖండించిన విజయ్
- సిద్దాంత పరంగా బీజేపీకి వ్యతిరేకమని స్పష్టం
- జిల్లా కార్యదర్శులతో వర్చువల్ సమావేశాలు
- అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వేగవంతం

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించే అవకాశం ఉండటంతో అన్ని రాజకీయ పార్టీలూ తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈసారి ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నది సినీ నటుడు విజయ్ ప్రారంభించిన కొత్త రాజకీయ పార్టీ అయిన తమిళగ వెట్రి కజగం (టీవీకే). ఈ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకుంటుందనే అంశంపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.
ఇటీవల టీవీకే పార్టీ ఎన్‌డీఏ కూటమితో చేతులు కలుపుతుందనే వార్తలు పెద్దఎత్తున ప్రచారంలోకి వచ్చాయి. ముఖ్యంగా అన్నాడీఎంకే నేతృత్వంలోని కూటమితో కలిసి పోటీ చేసే అవకాశం ఉందని కొన్ని రాజకీయ వర్గాలు అంచనా వేశాయి. అయితే ఈ ప్రచారానికి టీవీకే పార్టీ స్పష్టమైన సమాధానం ఇచ్చింది. ఎన్‌డీఏతో పొత్తు పెట్టుకునే ఆలోచన లేదని పార్టీ అధికారికంగా ప్రకటించింది.ఈ విషయంపై పార్టీ ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ స్పష్టత ఇచ్చారు. టీవీకే జిల్లా కార్యదర్శులతో ఇటీవల వర్చువల్ సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. ఆ సమావేశంలో పార్టీ బలం, ఎన్నికల వ్యూహం, పొత్తుల అవకాశాలు వంటి అంశాలపై చర్చ జరిగినట్లు చెప్పారు. అయితే ఎన్‌డీఏతో పొత్తు పెట్టుకునే అవకాశం లేదని స్పష్టం చేశారు.
సిద్ధాంతాల పరంగా బీజేపీ తమకు వ్యతిరేక పార్టీ అని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఆ పార్టీతో కలిసి పనిచేయడం సాధ్యం కాదని చెప్పారు. ప్రస్తుతం ఎన్‌డీఏతో టీవీకే పొత్తు గురించి జరుగుతున్న చర్చలు పూర్తిగా ఊహాగానాలేనని తెలిపారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కొన్ని వర్గాలు ఈ ప్రచారం చేస్తున్నాయని కూడా ఆయన అన్నారు.అయితే సమావేశంలో పాల్గొన్న కొన్ని జిల్లా కార్యదర్శులు ఎన్నికల వ్యూహాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కొందరు నాయకులు ఎన్నికల్లో కూటమిగా పోటీ చేస్తే విజయావకాశాలు పెరిగే అవకాశం ఉందని సూచించినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై తుది నిర్ణయం పార్టీ నాయకత్వం తీసుకుంటుందని చెప్పారు.పార్టీ కార్యకర్తలు అధికారిక ప్రకటనలనే నమ్మాలని నిర్మల్ కుమార్ సూచించారు. సోషల్ మీడియాలో లేదా ఇతర వర్గాల్లో వచ్చే ప్రచారాలను విశ్వసించవద్దని కోరారు. పార్టీ నిర్ణయాలు ఎప్పటికప్పుడు అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. ఇదే సమయంలో టీవీకే-ఎన్‌డీఏ పొత్తు గురించి బీజేపీ నేతల అభిప్రాయాలను కూడా మీడియా ప్రశ్నించింది. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్‌ను ఈ విషయంపై ప్రశ్నించగా ఆయన నేరుగా స్పందించలేదు. కూటమి అంశంపై వ్యాఖ్యానించకుండా తప్పించుకున్నారు.తమ దృష్టి ప్రస్తుతం రాష్ట్ర ప్రజల సమస్యలపైనే ఉందని ఆయన చెప్పారు. ముఖ్యంగా చట్టవ్యవస్థలో ఉన్న లోపాలు, మహిళల భద్రత వంటి అంశాలపై తాము ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
టీవీకే పార్టీ ప్రారంభించిన సమయంలోనే విజయ్ కొన్ని రాజకీయ వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఆయన డీఎంకే తమ ప్రధాన రాజకీయ ప్రత్యర్థి అని చెప్పారు. అదే సమయంలో బీజేపీ సిద్ధాంతాల పరంగా తమకు వ్యతిరేక పార్టీ అని కూడా పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఇటీవల టీవీకే ఎన్‌డీఏ కూటమిలో చేరే అవకాశాలపై మరోసారి చర్చ మొదలైంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంలో మధ్యవర్తిత్వం చేస్తున్నారని కొన్ని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ కారణంగా టీవీకే-ఎన్‌డీఏ పొత్తు గురించి రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మరింత పెరిగాయి.
ఇంకా కొన్ని వర్గాలు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఈ విషయంపై ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నాయి. టీవీకే పార్టీని ఎన్‌డీఏలో చేర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరిగింది. అయితే టీవీకే నాయకత్వం తాజాగా ఇచ్చిన ప్రకటనతో ఈ ఊహాగానాలకు తెరపడినట్లైంది.ఇదే సమయంలో టీవీకే పార్టీ ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేసింది. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించినట్లు సమాచారం. పార్టీ తరపున పోటీ చేయాలనుకునే ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.
ఆ దరఖాస్తుల్లో నుంచి కొందరిని ఎంపిక చేసి విజయ్ స్వయంగా ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలుస్తోంది. సుమారు 60 మందిని ఇంటర్వ్యూ చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ఇప్పటికే తుది దశలో ఎంపిక చేసినట్లు సమాచారం. ఇదే సమయంలో ఒకవేళ భవిష్యత్తులో కూటమి ఏర్పడితే కొన్ని స్థానాలను మిత్రపక్షాలకు ఇవ్వాల్సి వస్తుందా అనే అంశంపై కూడా పార్టీ నాయకులు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో జిల్లా నాయకుల అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు సమాచారం.
మరోవైపు తమిళనాడు రాజకీయాల్లో ప్రధాన పోటీగా భావిస్తున్న రెండు కూటములు కూడా తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. అధికారంలో ఉన్న డీఎంకే నేతృత్వంలోని కూటమి ఇప్పటికే సీట్ల కేటాయింపులపై చర్చలు ప్రారంభించింది. ఆ కూటమిలో భాగమైన 21 పార్టీలతో చర్చలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి డీఎంకే ఇప్పటికే 28 స్థానాలు కేటాయించినట్లు సమాచారం. మిగతా మిత్రపక్షాలతో కూడా చర్చలు కొనసాగుతున్నాయి. త్వరలో పూర్తి స్థాయి సీట్ల పంపిణీపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఇక ఎన్‌డీఏ కూటమి విషయానికి వస్తే అన్నాడీఎంకే నేతృత్వంలో బీజేపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే సంకేతాలు ఉన్నాయి. అయితే సీట్ల కేటాయింపులపై ఇంకా అధికారిక చర్చలు ప్రారంభం కాలేదు.
తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10తో ముగియనుంది. దీంతో ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉంది. ఎన్నికల షెడ్యూల్ కోసం అన్ని రాజకీయ పార్టీలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లపై ఆయన వివరణ ఇచ్చారు. ఎన్నికల తేదీల నిర్ణయంలో రాష్ట్రంలో జరిగే ముఖ్యమైన పండుగలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు సూచించాయి. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్నికల కమిషన్ తెలిపింది.గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే డీఎంకే కూటమి స్పష్టమైన ఆధిక్యంతో అధికారంలోకి వచ్చింది. 2021 ఎన్నికల్లో డీఎంకే పార్టీ 133 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ 18 స్థానాల్లో గెలిచింది. పీఎంకే 5 స్థానాలు, వీసీకే 4 స్థానాలు గెలుచుకున్నాయి. ఇతర చిన్న పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 8 స్థానాల్లో విజయం సాధించారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్

- **రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్**

**ఆదిలాబాద్ జిల్లా,బోథ్ మార్చ్ 14(డి డి 9):-**

గత ఎలక్షన్ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు, రైతుబంధు త్వరలో విడుదల చేయలి లేనియెడల తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతాము గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారు, చేతకాకపోతే హామీలు ఎందుకు ఇవ్వాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు, రైతు భరోసా నిధులు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అలాగే వ్యవసాయ కూలీలకు 15 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని. బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజుగారు ex గ్రంధాలయ డైరెక్టర్ రమణ గౌడ్ గారు మాజీ ఆత్మ ఛైర్మన్ మల్లెపూల సుభాష్ గారు బి ఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్ గారు పాల్గొన్నారు





# కామారెడ్డి ఔటర్ రింగు రోడ్డు నిర్మాణానికి 500 కోట్లు

- **కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

**కామారెడ్డి, మర్చి 14(డిడి9 వార్త):**

కామారెడ్డి పట్టణ అభివృద్ధి దృష్ట్యా ఔటర్ రింగు రోడ్డు నిర్మాణానికి 500 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.గతంలో సుమారు 550 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 54 కిలోమీటర్ల పొడవుతో కామారెడ్డి పట్టణం చుట్టూ ఔటర్ రింగు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయని, ఆ ప్రాజెక్టుపై స్థల పరిశీలన చేసి పూర్తి ప్రణాళిక రూపొందించాలని ఇప్పటికే కేంద్ర మంత్రిని కోరిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి మరియు కొత్త రహదారుల నిర్మాణానికి సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కింద లింగపూర్ నుంచి టెక్రియల్ వరకు రహదారి అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు కేటాయించాలని కూడా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు .ఈ విషయంపై మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి ఔటర్ రింగు రోడ్డు పనుల ప్రణాళికను వేగవంతం చేయాలని అధికారులకు సూచించినట్టు, అలాగే 50 కోట్ల నిధుల కేటాయింపు విషయాన్ని కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

# గురుకుల కళాశాలకు ఫైర్ సేఫ్టీ సిలిండర్ విరాళం

**బీర్కూర్, మార్చి 14(డిడి9 వార్త):**

బీర్కూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల కళాశాలకు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రూ.5,000 విలువైన ఫైర్ సేఫ్టీ సిలిండర్‌ను బీర్కూర్ యువ నాయకుడు మియాపురం శశికాంత్ శనివారం విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వార్డ్ మెంబర్ రఘు, యువకులు బాలకృష్ణ, అశోక్, మేఘనాథ్ పాల్గొన్నారు. కళాశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ విరాళదాత మియాపురం శశికాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసంస్థల్లో భద్రతా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు భద్రతపై అవగాహన పెంచుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.



# ఎత్తొండ క్యాంప్‌లో పశువులకు ఉచిత టీకాలు

**నిజామాబాద్, కోటగిరి, మార్చి 14 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తొండ క్యాంప్ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు ఉచిత టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్య పశుసంవర్ధక శాఖ కోటగిరి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ విరమని అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గాలి కుంట వ్యాధి నివారణ కోసం మూడు నెలల పైబడిన ఆవులు, గేదెలకు ఉచితంగా టీకాలు వేశారు. మొత్తం 122 ఆవులు, గేదెలకు టీకాలు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విరమని, పశువైద్యుడు డాక్టర్ సురేష్ కుమార్, సిబ్బంది సుధీర్ గౌడ్, అటెండర్లు భూమేష్, భాస్కర్, సతీష్, గోపాలమిత్ర తుకారాం, పశు మిత్ర రాజేశ్, గ్రామ నాయకులు, పశు పెంపక యజమానులు పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో

**పోతంగల్, మార్చి 14 (డిడి9 వార్త):**

పొతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని ఎమ్మార్వో శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లు, పర్యవేక్షణ విధానం గురించి అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మొత్తం 181మంది విద్యార్థులు నమోదు కాగా, అందులో 181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగుతున్నాయని ఎమ్మార్వో పేర్కొన్నారు.




# పద్మశాలి భవనం కు విడుతల వారిగా MP నిదుల నుంచి 20లక్షలు ఇస్తాను MP గోడెం నగేష్.

**ఆదిలాబాద్ జిల్లా,బోథ్ మార్చ్ 14(డి డి 9):-**

బోథ్ పట్టణ పురాతన దేవాలయం శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం,పునఃనిర్మాణం పనులను పరిశీలించి .బోథ్ పట్టణం లో అత్య అధిక జనాభా కలిగిన పద్మశాలి సంఘానికి సంఘ భవనం లేదు. అని ఆదిలాబాద్ పార్లమెంట్ మెంబెర్ గోడెం నాగేష్ కు విన్నవించిన వెంటనే సానుకూలంగా స్పందించి. తన MP నిధుల నుంచి విడుతల వారిగా 20 లక్షలు ఇస్తాను అని పద్మశాలి సంఘం సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.



# ఏఐసీసీ ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నగేష్ పటేల్ గంధపు

**నిజామాబాద్, పోతంగల్, మార్చి 14 (డిడి9 వార్త):**



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలానికి చెందిన యువ నాయకుడు గంధపు నగేష్ పటేల్‌ను ఏఐసీసీ ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించడం పట్ల స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అహర్నిశలు కృషి చేస్తూ వస్తున్న నగేష్ పటేల్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల యువతతో పాటు జిల్లా, ఉమ్మడి జిల్లా ప్రజలు పార్టీ ఉన్నత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా గంధపు నగేష్ పటేల్ మాట్లాడుతూ తనను తెలంగాణ రాష్ట్రానికి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించిన సుక్పాల్ సింగ్ ఖైరా, అఖిలేష్ శుక్లా, జై వర్మ, అబ్దుల్ సామి ఆథర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన కృషిని గుర్తించి ఏఐసీసీకి అనుబంధమైన ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, పార్టీ హైకమాండ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసిన MP జీ.నగేష్ గారు.

**ఆదిలాబాద్ జిల్లా బోథ్, మార్చ్14(డి డి 9)**

ఆదిలాబాద్ శాసన సభ్యులు గోడం నగేష్‌గారు బోత్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ గారితోకలిసి బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి నగేష్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా డిమాండ్ ఉన్న విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని దీనివలన రైతులకు అక్కడి ప్రాంత ప్రజలకు విద్యుత్ అంతరాయం కొరత తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ సహకార సంఘం చైర్మన్ కదం ప్రశాంత్, నాయకులు జివి రమణ, అప్క కిషన్, రాజేశ్వర్, స్థానిక సర్పంచులు ఎదుగుతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కందకుర్తి పుష్కర ఘాట్ల అభివృద్ధికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**





త్రివేణీ సంగమంగా వెలుగొందుతున్న రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్లను మరింత సుందరంగా, భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా శనివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. పుష్కరాల కోసం చేపడుతున్న ఏర్పాట్లు, మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.... కందకుర్తి క్షేత్రానికి ఏటా లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారని, వారి సౌకర్యార్థం పుష్కరాల సబ్ కమిటీ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. కందకుర్తి ప్రాముఖ్యతను కాపాడుతూనే, వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టడమే మా చిత్తశుద్ధి. కేవలం తాత్కాలిక ఏర్పాట్లు మాత్రమే కాకుండా, పర్యాటకంగా కూడా ఈ ప్రాంతం అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన వివరించారు. పుష్కర పనులలో నిర్లక్ష్యానికి తావులేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లు, స్నానపు ఘాట్ల విస్తరణ, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచాలని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ... పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, గడువులోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కందకుర్తి అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ క్షేత్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మనల మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోబిన్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు సాయిరెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు లచ్చవార్ నితిన్, స్థానిక సర్పంచ్ గాయజుద్దీన్, ధనుంజయ, మాజీ సర్పంచ్ జవీద్, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బోల్ల శ్రీకాంత్, పేపర్ మిల్ ఉప సర్పంచ్ అబ్దుల్ ఖాన్, రెంజల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, నిరడి గంగాధర్, మధుకృష్ణ, సురేష్, సాయిలు, పుర్ఖన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు కమ్మర్‌పల్లి విద్యార్థి నాగశేషు



**నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :** కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన క్రీడాకారుడు నానం నాగశేషు జాతీయ స్థాయి యూత్ వాలీబాల్ పోటీలకు ఎంపికై మండల కీర్తిని దశదిశలా చాటాడు. విద్యాసాయి హైస్కూల్ పూర్వ విద్యార్థి అయిన నాగశేషు తన ప్రతిభతో జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి తెలిపారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ వేదికగా జాతీయ స్థాయి యూత్ వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. ఈ క్రీడా టోర్నీలో పాల్గొనేందుకు నాగశేషు ఎంపిక కావడంపై స్థానికులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నతనం నుంచే వాలీబాల్‌పై మక్కువ పెంచుకున్న నాగశేషు, నిరంతర సాధనతో ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని క్రీడాకారులు పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన నాగశేషును వాలీబాల్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.వి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశ్ గౌడ్, సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉపసర్పంచ్ అశోక్, కమ్మర్‌పల్లి వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు ఉట్నూర్ చైతన్య, విక్రమ్, అజారోద్దీన్ ప్రత్యేకంగా అభినందించారు. నాగశేషు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చి, రాష్ట్రానికి, మన జిల్లాకు గర్వకారణంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో యువకుడి అనుమానాస్పద మృతి



**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :** ఎడపల్లి మండలంలోని దూపల్లి గేటు సమీపంలో గల ఒక పంట పొలంలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. రెంజల్ మండలం దూపల్లికి చెందిన బాగుల గంగాధర్ (19) అనే యువకుడు శనివారం ఉదయం పొలంలోని బోరు మోటార్ నీటిలో పడి మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. వృత్తిరీత్యా మేస్త్రి పని చేసే గంగాధర్, ఇలా మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. యువకుడి మృతికి గల కారణాలను అన్ని కోణాల్లోనూ విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అక్రిడేషన్ +అడ్వర్టైజ్మెంట్స్ = ఆదాయం

**బజార్హత్నూర్, మార్చి 14:(డిడి9వార్త ):-** "అంగట్లో అక్రిడేషన్ "... పాత్రికేయ రంగం పతనావస్థ ... "పైసమే పరమాత్మ " " పాత్రికేయ గుట్టు ... పిడిఎఫ్ రట్టు "" ఒక్క , ఒక్క లోగో ఐదు వందలతో పోలుస్తూ ప్రతి రోజు వార్తలు " ఎటువంటి అర్హత లేని వ్యక్తులు కూడా ప్రభుత్వ ఆక్రిడేషన్ తో షో.ఓ జిల్లాలో అయితే మెకానిక్ కు ఆక్రిడేషన్ అంట ... " ఇలా తెలుగు కూడా సరిగా రాని వారు కూడా ఆక్రిడేషన్ తో ఆటలు " సంబంధిత రిపోర్టర్ నోట్ అని పెట్టి. " యాడ్ ఇస్తానని అన్నారు ... కనుక ఈ రెండు ఫోటోలు వాడండి " అని రాసిన మాటలను కూడా అది వార్తకు హెడ్డింగ్ పెట్టిన డెస్క్ మహనీయులకు జోహార్లు. ధన దాహం తప్ప సమాజ హితం మరిచి డబ్బుల యావ ఎక్కువైపోయేసరికి జర్నలిజం విలువలు పడిపోతున్నాయి. పిండి కొద్ది రొట్టె అన్నట్లు ... చాలా పత్రికల్లో క్వాలిఫైడ్ అనుభవం గల రిపోర్టింగ్ వ్యవస్థ ... గేట్ కీపింగ్ టీము (సబ్ ఎడిటర్లు ఎడిషన్ ఇంచార్జీలు ) పూర్తిగా మాయమైపోయింది. చదవడం రాయడం వస్తే చాలు అటువంటి వారిని ఎంపిక చేసుకొని అరకొర జీతం ఇచ్చి ఉద్యోగంలో పెట్టుకుంటున్నారు. విషయంతో సంబంధం లేకుండా వారికి కళ్ళ కనపడిందే పేజినేషన్ చేసి ప్రింట్ కి ఇచ్చేస్తున్నారు. దీనికి తోడు చదువు సంధ్య లేని కొందరు ప్రభుత్వ అక్రిడిటేషన్ కార్డు కోసం కొన్ని మీడియా యాజమాన్యాలకు ఎదురు డబ్బిచ్చి విలేకరులుగా సమాజంలో కనబడుతున్నారు.

# విద్యుత్ లైన్ల వద్ద అప్రమత్తత అవసరం

బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) : సాలూర మండలంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు, రైతుల సమస్యలను తెలుసుకునేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పల్లె పొలం బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ గంగా కిషన్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పేరుకుపోయిన పిచ్చిమొక్కలను, ముళ్ల పొదలను తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గంగా కిషన్ మాట్లాడుతూ... వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ లైన్లు లేదా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే, ఆలస్యం చేయకుండా వెంటనే స్థానిక లైన్మెన్లకు సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అక్రమ విద్యుత్ కనెక్షన్లు వాడరాదని కేవలం అధికృత కనెక్షన్లనే వినియోగించుకోవాలని కోరారు. విద్యుత్ శాఖాధికారుల రాకతో సమస్యల పరిష్కారానికి బాటలు పడతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు శివరాజ్, నవీన్, సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.








# భక్తి పారవశ్యంలో ఇందూరు తిరుమల

- **అశ్వవాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు**
- **కన్నుల పండుగగా దోపోత్సవం**
- **సామూహిక భగవద్గీత, సహస్రనామ పారాయణాలు**

**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :** ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు ఏడవ రోజు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఉదయం నిత్య హవన పూర్ణాహుతి అనంతరం సామూహిక భగవద్గీత పఠనంతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది. ఆ తర్వాత శ్రీ పవన్ శర్మ ఆధ్వర్యంలోని షాక్తా పరిషత్ బృందం, మహిళా శిష్యులు విష్ణు సహస్రనామ, లలిత సహస్రనామ పారాయణాలు, సౌందర్యలహరి సామూహిక గానాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం శ్రీనివాసుడు అశ్వవాహనంపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వవాహనంపై వచ్చిన శ్రీవారు సిరిసంపదలను ప్రసాదిస్తారని శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి వారు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన దోపోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తిరుమంగై ఆళ్వారు జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఆళ్వారుల్లో చివరివారైన తిరుమంగై ఆళ్వారు పూర్వ నామం పరకాలుడు. ఆయన కుముదవల్లి ప్రేమలో పడి, నిత్యం 1008 మంది శ్రీ వైష్ణవులకు తదియారాధన (భోజనం) ఏర్పాటు చేసేవారు. ఇందుకోసం తన సంపద అంతా ఖర్చయిన తర్వాత, దోపిడీల ద్వారా వచ్చిన సొమ్ముతో ఈ కైంకర్యాన్ని కొనసాగించేవారని, ఆపై సాక్షాత్తు మహావిష్ణువు దర్శనంతో ఆళ్వారుగా మారారని జీయర్ స్వామి వారు వివరించారు. ఈ ఘట్టాన్ని చూసి భక్తులు పరవశించిపోయారు.

**సందడిగా బ్రహ్మోత్సవాలు..**

నిజామాబాద్ నగరం, నర్సింగ్‌పల్లి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. ఆడబిడ్డలు మంగళహారతులతో



స్వామివారికి ఘనస్వాగతం పలికారు. ఆలయ ధర్మకర్త శ్రీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, శ్రీశ్రీ శ్రీ దేవనాథ స్వామి వారి మంగళాశాసనాలతో కార్యక్రమాలు జరగడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, విజయసింహారెడ్డి, డీసీపీ బసవ రెడ్డి, సాయారెడ్డి, ఎంపీటీసీ రాములు, నర్సారెడ్డి, పృథ్వి, ప్రవీణ్, నరాల సుధాకర్, రమేష్, భాస్కర్, నరేందర్, గంగారెడ్డి, సాయిలు, మురళి పాల్గొన్నారు. యజ్ఞాచార్యులు అనంత్ కుమార్ ఆచార్య, అర్చక స్వాములు సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్యులు, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేళ.. పేదలకు అండగా ప్రభుత్వం కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. రెంజల్, నవీపేట్, ఎడపల్లి మండలాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మైనార్టీలకు ప్రభుత్వం తరపున రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. గత పదేళ్ల కాలంలో రేషన్ కార్డులు పొందలేక ఇబ్బందులు పడిన సుమారు 9 నుండి 10 లక్షల పేద కుటుంబాలను గుర్తించి, కొత్త కార్డులను మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, గతంలో పంపిణీ చేసిన ముతక బియ్యం స్థానంలో కిలోకు అదనంగా రూ.15 వెచ్చించి నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్నామని గుర్తు చేశారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తూ 70 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల బాట పట్టి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలు కావొద్దని, నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నాణ్యమైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో కులమతాలకు అతీతంగా, సోదరభావంతో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఐక్యత ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆయన ముందస్తు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, మండల అధికారులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో మైనార్టీలు పాల్గొన్నారు.








# కొత్త పాఠశాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఆదిలా బాద్ ఎంపి జి.నగేష్

**బజార్ హత్నూర్, మార్చి 14 (డిడి 9వార్త ):-** ఆదిలాబాద్ జిల్లా ముద్దు బిడ్డ పేదల పెన్నిధి అలుపెరుగని యువ నాయకుడు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజా సంక్షేమమే పరమా వదిగా భావించే మన ప్రజా ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శనివారం రోజు ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని. గోకొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఒక కొత్త పాఠశాల ను మంజూరు చేసి కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి భూమి పూజను చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపి కి శాలువాతో సత్కరించారు. ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.మును ముందు మరికొని అభివృద్ధి పనులు మా ఊరికి మంజూరీ ఇప్పించి సహకారం అందించాలని ఎంపితో గ్రామస్తులు మనవి చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, బిజెపి మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్,అల్కె గణేష్, చట్ల సుఖదేవ్, మేకల వెంకన్న, భోజరెడ్డి, నాణెంరమణ,కొత్త శంకర్, బొడ్డు భోజన్న, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎండోమెంట్ EE రాజేష్ గారిని కలిసిన శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ కమిటి సభ్యులు.

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మార్చ్ 14(డి డి 9):-** ఈనెల 30వ తేది సోమవారం బోథ్ పట్టణం లో శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం. పునఃనిర్మాణం శంకుస్థాపన కు ఎండోమెంట్ EE రాజేష్ గారిని ఆహ్వానించి, ఆలయానికి మార్క్ఔట్ ఇవ్వవలిసిందిగా. ఆలయ కమిటీ సభ్యులు మేరుగు భోజన్న, భైరీ రవి, సిరిపురం చందు, మాసం అనిల్, తడక పోశెట్టి, ఆడెపు ప్రసాద్, సత్తయ్య కలిసి కోరడమైనది.



# గ్యాస్ సిలిండర్ల కొరత లేదు:

- **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, మార్చి : 14 డిడి9వార్త ప్రతినిధి ):-**

ఆదిలాబాద్ జిల్లాలో గృహ అవసరాలతో పాటు విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, సరిపడానిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, చమురు కంపెనీల సేల్స్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసాఇచ్చారు. ప్రతిరోజూ బుకింగ్, సరఫరా వివరాలపై నివేదిక సమర్పించాలని డీలర్లను ఆదేశించారు. ముఖ్యంగా ఆసుపత్రులు, వసతి గృహాలు, అనాధ శరణాలయాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిరంతరాయంగా గ్యాస్ సరఫరా చేయాలని సూచించారు. గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించినా లేదా అక్రమంగా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టేందుకు పౌర సరఫరాల అధికారులు,డి.టి.లు,ఎస్.ఐ.లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే నిత్యావసర వస్తువుల చట్టంకింద కేసులునమోదు చేస్తామని చెప్పారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సకాలంలో డెలివరీ అందాలని, డెలివరీ బాయ్స్ సిలిండర్లను దారి మళ్లించకుండా డీలర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే, సిలిండర్లలో గ్యాస్ తూకం ఖచ్చితంగా ఉండాలని, తూనికల కొలతల శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు చమురు కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించి ఎల్. పి. జి.గ్యాస్ సిలిండర్ల నిల్వలు, ఆన్లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సురేందర్, అటవీశాఖ అధికారులు ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా పౌర సరఫరాల అధికారి నందిని, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామీణ నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలి

- **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, మార్చి : 14(డిడి9వార్త ప్రతినిధి )**

మారుమూల గ్రామాల నుంచి వెలువడుతున్న సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందించి వాటిని పారిశ్రామిక స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన సుమారు 40 మందికి పైగా యువ ఆవిష్కర్తలు, విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులు, ఆలోచనలను ప్రదర్శించారు. ముఖ్యంగా వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలు, పర్యావరణహిత ఇంధన వనరులు, ఆరోగ్య రంగానికి సంబంధించిన వినూత్న నమూనాలు కార్యక్రమానికి హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి కేవలం మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్న ప్రతిభను వెలికితీయడం అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నూతన ఆవిష్కరణలను వెలికితీసి వాటిని వ్యాపార మార్గాలుగా మలచడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానికంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించేందుకు ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లుతెలిపారు.హైదరాబాద్ నుంచి వచ్చిన నిపుణుల బృందం ఆవిష్కర్తలతో ప్రత్యక్షంగా చర్చించి వారి ఆలోచనలను మరింత మెరుగుపరుచుకునే విధంగా మార్గనిర్దేశం చేసింది. ఐడియా వ్యాలిడేషన్, ప్రోటోటైపింగ్, గోటుమార్కెట్ స్ట్రాటజీ, నిధుల సమీకరణ, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆవిష్కర్తలకు అవగాహన కల్పించారు.అనంతరం వినూత్న ఆలోచనలతో పాల్గొన్న యువకులు, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి వారి ఆవిష్కరణల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమం అనంతరం ఆవిష్కర్తలను అధికారులుమెమెంటోలు,పూలమొక్కలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ రమేష్, డిపిఆర్ఓ ఇ. విష్ణువర్ధన్, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఈడీఎం రవి, రెడ్కో డి.ఎం శ్రీనివాస్, వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ నికినీ వర్మ, టి. జి. ఐ. సి. ప్రతినిధులు ప్రణయ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ఎస్సెస్సీ పరీక్షలు

**నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**

జిల్లావ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా పరీక్షా కేంద్రాలకు హాజరవ్వగా, విద్యాశాఖ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తొలిరోజు జరిగిన తెలుగు పరీక్షకు మొత్తం 24,404 మంది విద్యార్థులకుగాను 24,353 మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ వెల్లడించారు. వివిధ కారణాల రీత్యా 51 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయన స్పష్టం చేశారు. పరీక్షా నిర్వహణలో పారదర్శకతను పెంచేందుకు మరియు మాస్ కాపీయింగ్‌ను పూర్తిగా అరికట్టేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 144 పరీక్షా కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అదనంగా ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దింపి పరీక్షా కేంద్రాల్లో నిరంతరం నిఘా ఉంచారు. అన్ని కేంద్రాల్లోనూ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించామని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సాగాయని డీఈవో వివరించారు.

ఒత్తిడి వద్దు.. ప్రణాళికే ముద్దు:డీఈవో అశోక్

పరీక్షల నిర్వహణ సజావుగా సాగుతున్న వేళ, విద్యార్థులు అనుసరించాల్సిన విధివిధానాలపై డీఈవో అశోక్ ప్రత్యేక సూచనలు చేశారు. పరీక్షల మధ్య నాలుగు నుంచి ఐదు రోజుల విరామం ఉన్నందున విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ సమయాన్ని విద్యార్థులు ఎంతో బాధ్యతగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవడం ద్వారా సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజుకు మూడు నుండి నాలుగు అధ్యాయాల చొప్పున పునర్విమర్శ చేసుకుంటే, నిర్ణీత సమయంలోనే పూర్తి సిలబస్‌ను సులభంగా కవర్ చేయవచ్చని ఆయన వివరించారు. ఏ విధమైన ఆందోళన చెందకుండా ప్రశాంతమైన చిత్తంతో పరీక్షలు రాస్తేనే ఆశించిన స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అశోక్ పేర్కొన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన ప్రణాళికలను అనుసరించి, పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.



## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల బహిరంగ వేలం

**నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్న వివిధ వాహనాలకు ఈ నెల 16న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ అధికారులు ప్రకటనలో తెలిపారు. నగరంలోని సుభాష్‌నగర్‌లో గల ఎక్సైజ్ స్టేషన్‌లో ఉదయం 10గంటలకు వేలం ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనే వారు రూ. 5 వేలు డిపాజిట్ చెల్లించి, టికెట్ పొందాలని సూచించారు. వాహనాల కొనుగోలుపై ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## అటవీ సిబ్బందికి పులుల కదలికలపై అవగాహన

**నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో పులుల సంచారం నేపథ్యంలో, అటవీశాఖ అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండే సిబ్బందికి వన్యప్రాణుల కదలికలపై అవగాహన కల్పించేందుకు శనివారం కమ్మర్‌పల్లి రేంజ్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుణేకు చెందిన టైగర్ రెస్క్యూ టీం నిపుణులు మరియు హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్ వెటర్నరీ వైద్యులు హాజరై సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వన్యప్రాణి నిపుణులు మాట్లాడుతూ... పులులు అటవీ ప్రాంతం నుంచి జనావాసాల వైపు ఎందుకు వస్తున్నాయో వివరించారు. పులుల కదలికలను గుర్తించడం, వాటిని గమనించేటప్పుడు అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఒకవేళ పులిని చూసినప్పుడు ఎటువంటి ఆందోళన చెందకుండా సిబ్బంది ఎలా వ్యవహరించాలి, గ్రామస్తులను ఎలా అప్రమత్తం చేయాలి, పశువుల కాపరులకు ఎలాంటి సూచనలు ఇవ్వాలి అనే అంశాలను డెమో ద్వారా వివరించారు. సిబ్బంది తమ ప్రాణాలను రక్షించుకుంటూనే, మూగజీవాలను ఎలా కాపాడాలో తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రవీందర్, డీఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ పాల్గొని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అటవీశాఖ పకడ్బందీ చర్యలు చేపడుతుందని వారు తెలిపారు. పులుల ట్రాకింగ్ కోసం అనుసరిస్తున్న సాంకేతిక పద్ధతులను సిబ్బంది క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి, సిరికొండ, ఇందల్వాయి రేంజ్‌ల బీట్ ఆఫీసర్లు, క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పరీక్షలు రాయండి : సర్పంచ్ ఎస్.లావణ్య

**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**

సాలూర మండల కేంద్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక సర్పంచ్ సోక్కం లావణ్య రవి ముందుండి పర్యవేక్షించడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థుల వద్దకు స్వయంగా వెళ్లిన సర్పంచ్ వారికి పెన్నులను అందజేసి ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలు పునాది వంటివని, పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకుని ప్రశాంతమైన మనస్సుతో పరీక్షలు రాయాలని తెలిపారు. మంచి ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.



## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు : డీఎంహెచ్ఓ రాజశ్రీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ రాజశ్రీ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆమె సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులు, మందుల సరఫరా రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి వైద్య సేవలు, నిర్వహణ తీరుపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని పాత భవనాన్ని పరిశీలించిన డీఎంహెచ్ఓ, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతామని వెల్లడించారు. అలాగే, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మందుల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి రాజ్ కుమార్, హెచ్ ఎస్ సాయి కుమారి, స్టాఫ్ నర్స్ రోజా వైద్య సిబ్బంది ఉన్నారు.



## కిరాతక హత్య కేసులో ఏడుగురు అరెస్టు

- **మేనమామపై కక్షతో పథకం ప్రకారం అంతం..**
- **వాహన తనిఖీల్లో పట్టుబడిన నిందితులు**
- **ఇందల్వాయి పోలీసుల వెల్లడి**

**నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**

కుటుంబ, ఆస్తి రాజకీయ విభేదాల నేపథ్యంలో తన మేనమామను కిరాతకంగా పొడిచి చంపిన కేసులో ఏడుగురు నిందితులను ఇందల్వాయి పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నిజామాబాద్ ఏసీపీ బి.ప్రకాష్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి సీఐ కె.వినోద్, ఇందల్వాయి ఎస్సై జి.సందీప్ ఈ కేసును ఛేదించారు. పోలీస్ లు తెలిపి వివరాల ప్రకారం... లింగాపూర్‌కు చెందిన ఇమ్మడి గోపికి తన మేనల్లుడు దగ్గి సతీష్‌తో గత కొంతకాలంగా భూమి, రాజకీయ విషయాల్లో గొడవలు ఉన్నాయి. ఇదే కాకుండా సతీష్ స్నేహితుల విషయాల్లో కూడా గోపి జోక్యం చేసుకోవడంతో సతీష్ కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా గోపిని అంతం చేయాలని తన స్నేహితులు కొండ శ్రీధర్, కొండ రవికుమార్, బండోళ్ళ దేవేందర్, అల్ల కొండ నర్సయ్య, కోమన్‌పల్లి ప్రశాంత్‌తో కలిసి పథకం వేశాడు. ఈ క్రమంలో సతీష్, స్థానికుడైన చిన్నరెడ్డి సంతోష్ రెడ్డి సహాయం కూడా కోరాడు. మార్చి 11న రాత్రి గౌరారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గోపి కారును చూసిన నిందితులు ఆయన లింగాపూర్ వెళ్తుండగా కాపు కాశారు. గోపి కారును సతీష్ తన ఎంజీ హెక్టర్ కారుతో ఢీకొట్టాడు. కారులోంచి బయటకు వచ్చి తప్పించుకునేందుకు ప్రయత్నించిన గోపిని నిందితులు కత్తులతో పొడిచి అక్కడికక్కడే హతమార్చి పరారయ్యారు.

వాహన తనిఖీల్లో పట్టుబడిన నిందితులు.

శనివారం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో వెళ్తున్న నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని ఒప్పుకోవడంతో వారు హత్యకు ఉపయోగించిన కమ్మ కత్తి, రక్తపు మరకలున్న బట్టలు, ఏడు సెల్‌ఫోన్లు, ఒక స్ప్లెండర్ మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## థర్డ్ పార్టీ అప్లికేషన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**

**ఆదిలాబాద్, మార్చి : 14 (డిడి9వార్త ప్రతినిధి ) :-**

భారతదేశంలో సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు మితిమీరి అమాయకులను మోసం చేస్తున్న సందర్భంలో ప్రజలు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. అప్రమత్తతోనే, అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జిల్లాలోని సైబర్ బృందాలచే ప్రతి పోలీస్ స్టేషన్ల వారిగా నూతనంగా ఏర్పాటు చేయబడిన "ఖాకి కిడ్స్" అనే కార్యక్రమంలో ద్వారా పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరు ప్రస్తుత సమాజంలో ప్రజలు మోసపోతున్న సందర్భాలపై వివరణను అందించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కు సంప్రదించాలని, లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలనితెలిపారు ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని, గంటలోపు ఫిర్యాదు చేసిన వారి నగదు తిరిగి వచ్చే అవకాశాలుఎక్కువగా ఉన్నాయని తెలిపారు. సమాజంలో ముఖ్యంగా థర్డ్ పార్టీ అప్లికేషన్లను వినియోగిస్తూ మొబైల్ ఫోన్లో వాటికి పూర్తిగా అనుమతులను ఇవ్వడం వల్ల మొబైల్ ఫోన్ డాటా అనేది చోరీకి గురవుతుందని, దానివల్ల సామాన్య ప్రజల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లి బ్లాక్ మెయిల్ కి పాల్పడే అవకాశం ఉన్నందున థర్డ్ పార్టీ అప్లికేషన్లువినియోగాన్ని నిరోధించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వెబ్సైట్లను అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసుకోకుండా ఉండాలని తెలిపారు. ఈ అప్లికేషన్లలో ముఖ్యంగా లోన్ ఆప్స్, ఏపీకే ఫైల్స్‌ఉంటాయని తెలిపారు. అదేవిధంగాసోషల్ మీడియా నందు జాబ్ ఫ్రాడ్, వర్క్ ఫ్రం హోం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్,ఏఐఆధారిత వీడియో మెసేజ్లతో సందేశాలతో కూడిన ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాంటివి నూతన సమాజంలో ప్రస్తుతం చలామణిలో ఉన్న నేరాలు వీటిని వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు వస్తాయని అత్యాశ చూపి మోసగాళ్లు అమాయకులను, యువతను,విద్యార్థులను, నిరుద్యోగులను మోసంచేస్తుంటారని తెలిపారు.సమాజంలో అధికారుల పేరుతోమోసంచేసేప్రయత్నం,అధికారి పేరుతో డబ్బులు పంపాలనే ప్రయత్నం సైబర్ నేరగాళ్లు చేస్తుంటారని బాధితులు ఎలాంటి వాటిని నమ్మకుండా నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు.



DD9 వార్త
DD9 Vartha
ఆదివారం
15-03-2026
హైదరాబాద్

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ మేయర్ సన్మానం

**నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ నగరపాలక సంస్థ 28వ డివిజన్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మేయర్ కూరగాయల ఉమా రాణి ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మేయర్‌కు పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముదిరాజ్ సామాజికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో మేయర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. 28వ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారానికి, ముదిరాజ్ సంఘం అభివృద్ధికి మేయర్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని, అన్ని వర్గాల ప్రజలను సమదృష్టితో చూస్తూ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. నిజామాబాద్ నగర సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, డివిజన్ల వారీగా సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ ముదిరాజ్ సంఘం బాధ్యులు, పలువురు ముఖ్య నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి.. ఎమ్మెల్యేకు టీపీయూఎస్ వినతి

- **246 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**



ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ టీపీయూఎస్ సంఘం నాయకులు శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్ల కిషన్ రెడ్డి, మధుసూదన చారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నూతన పీఆర్సీ అమలులో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే పాత పెన్షన్ సౌకర్యం వంటి కీలక అంశాలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి వరం :** అనంతరం డిచ్‌పల్లిలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొని నియోజకవర్గ పరిధిలోని 246 మంది లబ్ధిదారులకు రూ. 2,46,28,536 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికంగా బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఈ సాయం ఒక వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, రెవెన్యూ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# 16 నుంచి 20 మధ్య భారీ వర్షా లు
# జాగ్రత్తలు పాటించాలి

**బజార్హత్నూర్, మార్చి 14(డిడి 9వార్త ):-**

తెలంగాణ రాష్ట్రంలో మార్చి 1620 తేదీల మధ్యలో చాలా జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, బలమైన ఉరుములు, మెరుపులు, పిడుగులు, ఈదురుగాలులు, వడగళ్ల వానలు పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. గరిష్ట తీవ్రత తెలంగాణ లో మార్చి 18 19 తేదీలలో ఉండబోతుంది.దీని కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
రైతులు తమ పంటలను వర్షాలు, ఈదురుగాలులు, వడగళ్ల వర్షాలు నుండి కాపాడుకోవాలి తమ పంటలను గోడౌన్ , కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్ లో భద్రపరచుకోవాలి.వర్షం కురిసే సమయంలో పిడుగులు అధికంగా ఉంటాయి, కావున వర్షం కురిసే సమయంలో ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలి. వర్షాలతో పాటు ఈదురు గాలులు ఉంటాయి. కాబట్టి, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



## నేడు బోధన్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(-డీడీ9 వార్త) :**


బోధన్ పట్టణంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆదివారం పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షుడు పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, బోధన్ శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తారని పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించాలని పాషా కోరారు. తమ పరిధిలోని వార్డులలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంజూరైన లబ్ధిదారులకు తక్షణమే సమాచారం అందించి, వారిని సకాలంలో సబ్ కలెక్టర్ కార్యాలయానికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హనుమాన్ చాలీసాతోనే సంకటాల నుంచి విముక్తి

- **హనుమాన్ చాలీసాతోనే సంకటాల నుంచి విముక్తి**
- **భీంగల్‌లో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా శతవారాల విజయోత్సవం**
- **వైభవంగా సామూహిక పారాయణం, ఆధ్యాత్మిక మహాసభ**
- **ప్రసంగించిన శ్రీధరానంద భారతీ, వేద పునీతానంద భారతీ స్వామీజీలు**

**నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**

హనుమాన్ చాలీసా పారాయణం మానవాళికి రక్షాకవచం లాంటిదని, నిత్యం దీనిని పఠించడం వల్ల సకల సంకటాల నుండి విముక్తి లభిస్తుందని ఆధ్యాత్మిక వేత్తలు ఉద్బోధించారు. భీంగల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో శనివారం హనుమాన్ చాలీసా శతవారాల విజయోత్సవ ఆధ్యాత్మిక మహాసభ అత్యంత భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైదిక ధ్యాన యోగ ఆశ్రమ వ్యవస్థాపకులు ఆచార్య శ్రీధరానంద భారతీ స్వామి, ప్రముఖ ప్రవచన వక్త వేద పునీతానంద భారతీ స్వామి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించిన స్వామీజీలు భక్తులను ఉద్దేశించి అమృత ప్రవచనం చేశారు. నేటి యాంత్రిక జీవనంలో మానసిక ప్రశాంతత కరువవుతోందని, భయం, ఆందోళనల నుంచి బయటపడాలంటే ఆధ్యాత్మిక చింతన ఒక్కటే మార్గమని వారు స్పష్టం చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల కలిగే ఫలితాలను వివరిస్తూ.. ఇది కేవలం ఒక స్తోత్రం మాత్రమే కాదని, ఆత్మవిశ్వాసాన్ని నింపే గొప్ప మంత్రమని పేర్కొన్నారు. శని దోషాలు, దుష్టశక్తుల ప్రభావం నుంచి విముక్తి లభించి, దైవిక రక్షణ దొరుకుతుందని, ఆరోగ్య ఐశ్వర్యాలతో పాటు జీవితంలో విజయం సిద్ధిస్తుందని భక్తులకు వివరించారు. మహాసభలో భాగంగా నిర్వహించిన సత్సంగం, భజన కీర్తనలు భక్తులను పరవశింపజేశాయి. భక్తులందరూ కలిసి సామూహికంగా హనుమాన్ చాలీసాను పారాయణం చేయడంతో విద్యానగర్ కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి కంకణాల రాజేశ్వర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ ఆధ్యాత్మిక సంగమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జే.జే నర్సయ్య, కౌన్సిలర్ పర్స అనంతరావుతో పాటు ప్రముఖులు నడుకుడ గంగసాయన్న, మందం భూమేశ్వర్, పీరి గంగాధర్, రాగి రమేశ్, కనక దాసు, చింతలూరి గంగాధర్, గజ్జెల నీలకంఠం, కొట్టూరు విజయ్, కొట్టూరు కిషన్, ధర్మజాగరణ గంగాధర్ పాల్గొన్నారు.



# విద్య, ఉపాధితోనే మైనారిటీల సాధికారత

- **ఇఫ్తార్ విందులో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి**

**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 మార్చి(డీడీ9 వార్త) :**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి, వారితో కలిసి విందులో పంచుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం మంది పేద వర్గాలకు చెందిన విద్యార్థులే చదువుతున్నారని గుర్తు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ పాఠశాలలు కుదేలయ్యాయని, అయితే తమ ప్రభుత్వం సర్కారు బడులను ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ఉన్నత పాఠశాలల వరకు మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పిస్తామన్నారు. ఉపాధి అవకాశాల గురించి ప్రస్తావిస్తూ.. కేవలం చదువు మాత్రమే సరిపోదని, మారుతున్న కాలానికి అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ (ట్రైనింగ్) అవసరమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమలకు అవసరమైన విధంగా యువతను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపడతామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పేద ముస్లింలకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని, పండుగ కానుకల పంపిణీ ద్వారా ప్రతి ఇంట్లో సంతోషం నింపే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. లౌకికవాదానికి కట్టుబడి అందరం కలిసిమెలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు వైద్య పరీక్షల నిర్వహణ

- **జిల్లాలో 340 మందికి టీకాల పంపిణీకి సన్నద్ధం: డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీ**

**నిజామాబాద్ జిల్లా, 14 మార్చి(డీడీ9 వార్త):**



జిల్లా నుంచి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల ఆరోగ్య సంరక్షణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలనే లక్ష్యంతో జిల్లాలోని మొత్తం 340 మంది హజ్ యాత్రికులకు రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. రాజశ్రీ తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్న యాత్రికులకు ఈ నెల 17వ తేదీ వరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వివిధ రకాల వైద్య పరీక్షలు చేపడుతున్నారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా ఎత్తు, బరువు కొలతలతో పాటు రక్త, మూత్ర పరీక్షలు ఇతర క్లినికల్ పరీక్షలను వైద్య బృందం నిర్వహిస్తోంది. పరీక్షల అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు ధ్రువీకరించబడిన వారికి ఈ నెల 23వ తేదీన ముందుజాగ్రత్త టీకాలను పంపిణీ చేయనున్నారు. యాత్రికులందరికీ అంటే మొత్తం 340 మందికి న్యూమోకొకల్ మెనింజైటిస్ టీకాలను వేయడంతో పాటు, 60 ఏళ్లు పైబడిన 56 మంది యాత్రికులకు ప్రత్యేకంగా ఇన్ఫ్లుఎంజా టీకాలను ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పవిత్ర యాత్రలో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఈ రోగనిరోధక టీకాలు రక్షణ కల్పిస్తాయని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ అశోక్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దహెగాం గ్రామంలో ఉచిత గాలికుంటూ టీకాలు.

**బజార్హత్నూర్, మార్చి 14(డిడి9వార్త ):-**

బజార్ హత్నూర్ మండలంలోని దహెగాం గ్రామంలో శనివారం రోజు ఉచిత గాలికుంటూనివారణ టీకాల శిభిరం ఏర్పాటు చేశారు.పలు గేదెలు,గొర్రెలు, మేకలు, పశువులకు ఉచిత టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ దుర్వ దేవుబాయి, డాక్టర్ పర్వేజ్అహ్మద్, సిబ్బంది సిహెచ్.అరవింద్,మారుతీ, దుర్గాజీ,సుధాకర్,జగన్, ఠాకూర్ సూరజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# 'విశ్వనాథ్ అండ్ సన్స్' టీజర్ రిలీజ్ డేట్ ఫిక్స్..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవెటెడ్ మూవీ 'విశ్వనాథ్ అండ్ సన్స్'సినిమా అనౌన్స్‌మెంట్ నుండే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా చిత్ర యూనిట్ ఇచ్చిన అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఈ సినిమా టీజర్ విడుదలకు చిత్ర బృందం ముహూర్తం ఖరారు చేసింది. వరుస హిట్లతో దూసుకుపోతున్న సూర్య, ఈ సినిమాలో 'సంజయ్ విశ్వనాథ్' అనే పవర్‌ఫుల్, ఎమోషనల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. "సంజయ్ విశ్వనాథ్ వచ్చేస్తున్నారు.. ప్రేమతో నిండిన హృదయంతో" అనే క్రేజీ క్యాప్షన్‌తో చిత్ర యూనిట్ టీజర్ డేట్‌ను ప్రకటించింది. మార్చి 16న సాయంత్రం 04:06 గంటలకు ఈ చిత్ర టీజర్ గ్రాండ్‌గా విడుదల కాబోతున్నట్లు వెల్లడించారు. ఇక ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, ఇప్పుడు టీజర్ కోసం ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.

టీజర్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా మేకర్స్ హీరో, హీరోయిన్ నడుచుకుంటూ వెళ్తున్న ఒక పోస్టర్‌ను షేర్ చేశారు. అయితే, ఇందులో ఒక ట్విస్ట్ ఇచ్చారు. ఇద్దరి ముఖాలు కనిపించకుండా నడుస్తున్న వారి కాళ్ల ఫోటోను రిలీజ్ చేయడంతో నెట్టింట పెద్ద చర్చ మొదలైంది. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. కానీ, ఈ పోస్టర్‌లో ఉన్నది మమితనా లేక సర్ప్రైజింగ్‌గా మరెవరైనా హీరోయిన్ ఉన్నారా? అనే సస్పెన్స్ అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూర్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా సమ్మర్ స్పెషల్‌గా రాబోతున్నట్లు టాక్ నడుస్తోంది.

## అది అసహ్యమైన ప్రవర్తన.. జయం రవి కామెంట్స్‌పై స్పందించిన ఆర్తి



ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన ఫైల్స్ బయటకు రావడంతో అంతర్జాతీయంగా రాజకీయ, వ్యాపార, వినోద రంగాలకు చెందిన పలువురు ప్రముఖుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ వివాదం బాలీవుడ్‌ను కూడా తాకడం గమనార్హం. ఎప్‌స్టీన్ నిర్వహించిన పార్టీలకు గతంలో కొందరు బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరయ్యారన్న కథనాలు రావడంతో సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇటీవల విడుదలైన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కొందరు బాలీవుడ్ నటీనటులు, దర్శక నిర్మాతలు ఎప్‌స్టీన్‌కు పంపిన ఈమెయిల్స్ ఉన్నట్లు బాలీవుడ్ మీడియా కథనాలు ప్రచురిస్తోంది. ఈ వివరాలు వెలుగులోకి రావడంతో ఆ పేర్ల చుట్టూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈమెయిల్స్ ఉండటం మాత్రాన నేరానికి సంబంధం ఉన్నట్లు కాదని కొందరు విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో తన పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నట్లు వచ్చిన వార్తలపై ఆధ్యాత్మిక గురువు, రచయిత దీపక్ చోప్రా స్పందించారు. ''నేనెప్పుడూ ఎలాంటి నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనలేదు. ఎప్‌స్టీన్‌తో నా పరిచయం చాలా పరిమితమైనది మాత్రమే. అతనిపై ఉన్న వివాదాస్పద లైంగిక నేరాల ఘటనలతో నాకు ఎలాంటి సంబంధం లేదు'' అని స్పష్టంగా చెప్పారు. తన పేరును అనవసరంగా ఈ వివాదంలో లాగుతున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మొత్తానికి ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన ఫైల్స్ ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో, ఇంకా ఎవరెవరి పేర్లు వెలుగులోకి వస్తాయన్న ఉత్కంఠ నెలకొంది. మరోవైపు, ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ప్రముఖులు తమపై వచ్చిన కథనాలను ఖండిస్తూ వివరణలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ వ్యవహారం బాలీవుడ్‌లో ఎంతవరకు ప్రభావం చూపుతుందన్నది వేచి చూడాల్సిందే.



# సైలెంటుగా మొదలెట్టిన హెబ్బా పటేల్!

అర్జున్ ఆర్ట్స్ సమర్పణలో చిత్రాలయ క్రియేషన్స్ బ్యానర్ మీద శ్రీలక్ష్మి.ఎం నిర్మాతగా ప్రొడక్షన్ నెంబర్ 3 రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాకి 'దర్జా' ఫేమ్ మ్యాక్ (సలీం మాలిక్) దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీలో హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ మూవీని మేకర్లు తాజాగా ప్రకటించారు.

ఎమోషన్, కామెడీ ఎంటర్టైన్మెంట్ జానర్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోన్న ఈ సినిమాని భారీ ఎత్తున రూపొందించబోతోన్నారు. ఈ మేరకు నటీనటులు, ఇతర సాంకేతిక బృందానికి సంబంధించిన వివరాల్ని ప్రకటించారు.

'దర్జా' మూవీతో అందరినీ మెప్పించిన మ్యాక్ (సలీం మాలిక్) ఈ మూవీకి స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు. ఆడియెన్స్‌కి కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా, డిఫరెంట్ సబ్జెక్ట్‌లతో ఆకట్టుకునే దర్శకుడు మ్యాక్ (సలీం మాలిక్) ఈ సారి ఓ కొత్త కాన్సెప్ట్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. ఈ ప్రాజెక్ట్‌కి మాటలు, పాటల్ని భాష్యశ్రీ అందించనున్నారు. కేవీఆర్ అడిషనల్ స్క్రీన్ ప్లేని రాశారు. ఎం. సమీర్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చనున్నారు. విష్ణు పానికర్ కెమెరామెన్‌గా పని చేయనున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా హెబ్బా పటేల్ నటించనున్నారు. మిగిలిన వివరాల్ని చిత్రయూనిట్ త్వరలోనే ప్రకటించనున్నారు.



## బాబీ దర్శకత్వంలో చిరు తదుపరి సినిమా

ఓవైపు థియేటర్లలో 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్ర సందడి కొనసాగుతుండగా.. మరోవైపు చిరంజీవి తదుపరి చిత్ర పనులు చకచకా సాగిపోతున్నాయి. బాబీ దర్శకత్వంలో ముస్తాబు కానున్న ఈ సినిమా వచ్చే నెలలో లాంఛనంగా మొదలు కానుంది. మార్చి నుంచి చిరు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పుడీ చిత్ర కథాంశానికి సంబంధించి మరో ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇది కూతురి సెంటిమెంట్‌తో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. దీంట్లో మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో అలరిస్తారని.. ఈ కథలో తన పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

## మారుతి తదుపరి ప్రాజెక్ట్‌పై ఊహాగానాలు

టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మారుతి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారారు, ప్రభాస్‌తో చేసిన ప్రతిష్టాత్మక చిత్రం 'రాజా సాబ' అనంతరం ఆయన తదుపరి ప్రాజెక్టుల గురించి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై తాజాగా ఒక స్పష్టత వచ్చింది, నిజానికి గత కొన్ని రోజులుగా మారుతి ఒక మెగా హీరోతో సినిమా చేయబోతున్నారని, స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయ్యాయని కొన్ని వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. దీనికి తోడు కొన్ని నిర్మాణ సంస్థల పేర్లు, నిర్మాతల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి, ఈ ప్రచారం కాస్తా వైరల్ కావడంతో అభిమానుల్లో అయోమయం నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, మారుతి తదుపరి సినిమా గురించి ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వార్తలన్నీ కేవలం పుకార్లు మాత్రమే, అవి పూర్తిగా నిరాధారమైనవని, అందులో ఎటువంటి వాస్తవం లేదని ఆయన పీఆర్ టీమ్ ప్రకటించింది, కేవలం క్లిక్ బైట్స్ కోసం లేదా అంచనాల కోసంసృష్టించిన వార్తలుగా వీటిని పరిగణించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. మారుతి తన ప్రతి ప్రాజెక్టును చాలా ప్లాన్డ్‌గా అనౌన్స్ చేస్తుంటారు, ఒకవేళ తన తదుపరి సినిమా ఖరారైతే, ఆ వివరాలను ఆయన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా, సంబంధిత నిర్మాణ సంస్థల అధికారిక ప్రకటనల ద్వారా వెల్లడిస్తారు అని పేర్కొన్నారు. అనధికారిక మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని షేర్ చేయడం వల్ల అనవసరమైన గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని మారుతి సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.



## గడ్డకట్టే చలిలో 12 గంటల పని..

యంగ్ బ్యూటీ ప్రియాంక మోహన్ నటనపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఆమె లేటెస్ట్ మూవీ 'మేడ్ ఇన్ కొరియా' విడుదలై మంచి టాక్ సొంతం చేసుకున్న నేపథ్యంలో, చిత్ర దర్శకుడు రా కార్తీక్ ప్రియాంకపై ఉన్న తన కృతజ్ఞతను చాటుకుంటూ సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. షూటింగ్ సమయంలో ప్రియాంక చూపించిన డెడికేషన్ చూసి చిత్ర యూనిట్ మొత్తం ఫిదా అయిపోయింది. ఈ విషయంపై దర్శకుడు స్పందిస్తూ.. "ప్రియాంక, మన సినిమా గురించి, ముఖ్యంగా నీ పర్ఫార్మెన్స్ గురించి నాకు వరుసగా కాల్స్, వాయిస్ నోట్స్ వస్తున్నాయి. ఇది నాకు చాలా సంతోషాన్నిస్తోంది. 'మనం ఎలాగైనా ఒక మంచి సినిమా తీయాలి, కచ్చితంగా సక్సెస్ అవ్వాలి' అని నువ్వు పదే పదే చెప్పే మాటలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. నీ నమ్మకాన్ని నేను నిలబెట్టుకున్నానని అనుకుంటున్నాను" అని ఎమోషనల్ అయ్యారు.

ముఖ్యంగా కొరియా షెడ్యూల్ గురించి దర్శకుడు కార్తీక్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అక్కడ గడ్డకట్టే చలి, కఠినమైన వాతావరణం ఉన్నప్పటికీ ప్రియాంక ఏమాత్రం వెనుకాడలేదట. ప్రతిరోజూ దాదాపు 12 గంటలకు పైగా నిరంతరాయంగా పనిచేస్తూ టీమ్ అందరిలోనూ జోష్ నింపిందని కొనియాడారు. ఎంతటి ఇబ్బంది ఎదురైనా అడ్జస్ట్ అవుతూ, సినిమా కోసం ఆమె పెట్టిన శ్రమ వెలకట్టలేనిదని ఆయన ప్రశంసించారు. ఈ సినిమాతో ప్రియాంక మోహన్ తన కెరీర్‌లో మరో మెట్టు ఎక్కిందని చెప్పవచ్చు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలో ఆమె అద్భుతంగా రాణించిందని ప్రేక్షకులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఒక రకంగా ప్రియాంక డెడికేషనే ఈ సినిమా సక్సెస్‌లో కీలక పాత్ర పోషించిందని చిత్ర బృందం నమ్ముతోంది.



# శర్వానంద్‌కు కలిసి వచ్చిన బాలయ్య సెంటిమెంట్

టాలీవుడ్‌లో కొన్ని చిత్రాలకు సంబంధించిన విశేషాలు భలే ఆసక్తికరంగా మారుతుంటాయి. అలాంటి సంఘటన ఒకటి హీరో శర్వానంద్ నటించిన నారి నారి నడుమ మురారి సినిమాకు జరిగింది. శర్వా హీరోగా రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో అనిల్ సుంకర నిర్మించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి సూపర్ హిట్ గా నిలిచింది. ఫెస్టివల్ సీజన్‌లో వచ్చిన చిత్రాల్లో చిన్న సినిమాగా వచ్చి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతూ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా మారింది.ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. దాదాపు 36 ఏళ్ల క్రితం నందమూరి బాలకృష్ణ హీరోగా, ఏ. కోదండ రామిరెడ్డి దర్శకత్వంలో 'నారి నారి నడుమ మురారి' అనే సినిమా విడుదలై అప్పట్లో సూపర్ హిట్‌గా నిలిచింది. అందుకే అదే టైటిల్‌ను శర్వానంద్ సినిమా కోసం ఫిక్స్ చేయగానే, అది బాలకృష్ణ సినిమా టైటిల్ కదా అని ఆయన అనుమతి తీసుకోవాలని శర్వానంద్ స్వయంగా బాలకృష్ణకు ఫోన్ చేసి విషయం వివరించగా, ఈ విషయం నాకెందుకు చెప్తున్నావు, నిరభ్యంతరంగా టైటిల్ పెట్టుకో అంటూ బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అంతేకాదు, టైటిల్ పెట్టుకోమని చెప్పడమే కాకుండా సినిమా షూటింగ్‌కు, టైటిల్ రివీల్ కు ముహూర్తం కూడా బాలకృష్ణ ఫిక్స్ చేశారట. ఇక భారీ సినిమాల మధ్య పోటీగా రిలీజ్ అయినా నారి నారి నడుమ మురారి శర్వా కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచి ఇటు నిర్మాతలకు అటు డిస్టిబ్యూటర్స్ కు భారీ లాభాలు తెచ్చిపెడుతోంది. ఈ విషయాన్నీ బాలయ్యకు చెప్పేందుకు శర్వానంద్ మరోసారి కాల్ చేయగా 'నా పేరు కాపాడావు? సినిమా సూపర్ హిట్ అయిందని తెలిసింది. ఇలానే రాబోయే రోజుల్లో మరిన్ని మంచి సినిమాలు చేయాలి' అంటూ శర్వానంద్‌ను దీవించారట బాలయ్య. ఆ సంతోషాన్ని తన ఫ్రెండ్స్ తో షేర్ చేసుకుంటూ ఇక నుంచి నా సినిమాలన్నింటికీ బాలయ్యతోనే ముహూర్తం పెట్టించుకుంటాను అని అన్నారట. మొత్తానికి, బాలయ్య టైటిల్ తో ఆయన పెట్టిన ముహూర్తంతో శర్వానంద్‌కు భారీ హిట్ అందుకున్నాడు.

